# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 03 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 306/ పేజీలు : 8 / వెల : రూ.5/-




కూరగాయల వ్యాపారులపైకి దూసుకెళ్లిన లారీ..



## సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

- పిటిషన్‌ను స్వీకరించేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది
- విజ్ఞప్తులు ఏమైనా ఉంటే హైకోర్టు ముందే చెప్పుకోవాలని స్పష్టం
- పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం నిరాకరించింది
- పాత విషయాలకు కొత్త చట్టాల ప్రకారం కేసులు పెడుతున్నారు
- ప్రస్తుత దర్యాప్తునకు కూడా సహకరించడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు
- సుప్రీంకోర్టు ముందు చాలా విషయాలు గోప్యంగా ఉంచారన్నారు

దుర్భాషలు ఉపయోగించే ఎవరైనా చట్టపర పరిణామాలను ఎదుర్కోవాల్సిందే.. ఏపీ హైకోర్టును ఆశ్రయించేందుకు ధర్మాసనం రెండు వారాల సమయమిచ్చింది : సుప్రీంకోర్టు

2

## ఆరోగ్య ఉత్సవాలకు సీఎం రేవంత్ శ్రీకారం..

### 213 అంబులెన్సులు ప్రారంభం

ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఆరోగ్య ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు.



## సీఎం చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ..

# చర్చంతా వాటిపైనే..!!

### తాజా రాజకీయ పరిణామాలు సైతం ప్రస్తావనకు వచ్చాయి

### కాకినాడలో రేషన్ బియ్యం మాఫియా పైనా సీఎం, డిప్యూటీ సీఎం చర్చలు



ఏపీ సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ భేటీ అయ్యారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో వీరిద్దరి సమావేశం జరిగింది. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. కాకినాడ పోర్టులో బియ్యం అక్రమ రవాణాపై సీఎం చర్చించినట్లు తెలిసింది. తాజా రాజకీయ పరిణామాలు, రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై చర్చించినట్లు సమాచారం. అలాగే, తన ఢిల్లీ పర్యటన విశేషాలను సైతం చంద్రబాబుతో పవన్ వివరించినట్లు సమాచారం. సోషల్ మీడియా కేసులు, నామినేటెడ్ పదవుల అంశంపై చర్చించినట్లు సమాచారం. ఇటీవల చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు మృతి చెందిన నేపథ్యంలో పవన్ చంద్రబాబును పరామర్శించారు. ఇందులో భాగంగా మధ్యాహ్న భోజన సమయంలో సీఎం నివాసానికి వెళ్లిన పవన్.. బియ్యం స్మగ్లింగ్‌కు కాకినాడ పోర్టు ప్రధాన కేంద్రంగా మారిందని, ఇంత పెద్ద బియ్యం దందాకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద నెట్‌వర్క్ పనిచేస్తోందని వివరించినట్లు సమాచారం. ఈ పోర్టులో పర్యటించే సమయంలో తనను అడ్డుకోవడం, ఇతర అనుభవాలను సైతం సీఎం వివరించినట్లు తెలుస్తోంది. కాకినాడ పోర్టులో కార్యకలాపాల పర్యవేక్షణకు ఐపీఎస్ స్థాయి అధికారిని నియమించాల్సిన అవసరంపైనా ఇద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం.

- ఇక సోషల్ మీడియాలో పోస్టులపై తీసుకుంటున్న చర్యలపైనా ఇరువురు నేతల చర్చలు
- వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామాతో ఖాళీ అయిన మూడు స్థానాల్లో.. ఎన్నికలు జరగనున్నాయి
- రేపటి నుంచి నామినేషన్లను స్వీకరించనున్న తరుణంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ భేటీ ఆసక్తి
- ఈ భేటీలో రాజ్యసభకు వెళ్లే వారి పేర్లు తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది..
- టీడీపీకి ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు
- ఈ ఉప ఎన్నిక ద్వారా పెద్దల సభలోకి మళ్లీ ఎంట్రీ అవ్వాలని భావిస్తోంది
- రాజ్యసభకు డిసెంబర్ 3 నుంచి 10 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు
- నామినేషన్ల ఉపసంహరణకు గడువు డిసెంబర్ 13..
- డిసెంబర్ 20న పోలింగ్ నిర్వహించి అదే రోజు ఫలితాలను ప్రకటించనుంది ఎన్నికల సంఘం..
- ఒక్క రాజ్యసభ అభ్యర్థి విజయం సాధించాలంటే కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం..
- ప్రస్తుతం వైసీపీ బలం 11 మాత్రమే. అందువల్ల ఆ పార్టీ రాజ్యసభ బరిలో నిలిచే అవకాశం లేదు

2లో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. సోమవారం మధ్యాహ్నం ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో వీరిద్దరి మధ్య పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాజ్యసభ సభ్యుల ఎంపిక, బీజేపీ ప్రతిపాదనపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇటీవల ఢిల్లీ పర్యటన వివరాలను చంద్రబాబు దృష్టికి పవన్ తీసుకొచ్చినట్లు సమాచారం.. అంతేకాకుండా తాజా రాజకీయ పరిణామాలు సైతం ప్రస్తావనకు వచ్చాయి. కాకినాడలో రేషన్ బియ్యం మాఫియా పైనా సీఎం, డిప్యూటీ సీఎం చర్చించారు. ఇక సోషల్ మీడియాలో పోస్టులపై తీసుకుంటున్న చర్యలపైనా ఇరువురు నేతలు చర్చించినట్టు తెలుస్తోంది.. వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామాతో ఖాళీ అయిన మూడు స్థానాల్లో.. ఎన్నికలు జరగనున్నాయి..రేపటి నుంచి నామినేషన్లను స్వీకరించనున్న తరుణంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ భేటీ కావడం ఆసక్తి రేపింది.. ఈ భేటీలో రాజ్యసభకు వెళ్లే వారి పేర్లు తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది.. టీడీపీకి ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. దీంతో ఈ ఉప ఎన్నిక ద్వారా పెద్దల సభలోకి మళ్లీ ఎంట్రీ అవ్వాలని భావిస్తోంది.. అయితే.. రాజ్యసభ రేసులో టీడీపీ నుంచి మాజీ రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, ఇక గుంటూరు ఎంపీ సీటును త్యాగం చేసిన మాజీ ఎంపీ గల్లా జయదేవ్, కంభంపాటి రామ్మోహన్ ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది.. జనసేన కూడా ఓ స్థానాన్ని అడుగుతున్నట్లు సమాచారం.. పొత్తు ధర్మంలో భాగంగా.. అనకాపల్లి లోక్ సభ సీటుని త్యాగం చేసిన మెగా బ్రదర్ నాగబాబు కూడా రేసులో ఉన్నారని సమాచారం.. దీంతో ఆయనకు రాజ్యసభ అవకాశం ఇవ్వాలన్న వాదన వినిపిస్తోంది. ఇక బీజేపీ కూడా మిత్ర ధర్మంగా తమకు ఒక సీటును ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. ఆపార్టీ నుంచి మాజీ సీఎం కిరణ్ కుమార్‌రెడ్డి రేసులో ఉన్నట్లు సమాచారం.. ముఖ్యంగా రాజ్యసభ ఎన్నికలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు టాక్ వినిపిస్తోంది..

**డిసెంబర్ 3 నుంచి నామినేషన్ల**

# బియ్యం దొంగలెవరు?

### ఇదో జాతీయస్థాయి కుంభకోణం

- రేషన్ బియ్యం అక్రమంగా విదేశాలకు తరలింపు వెనుక పెద్ద మాఫియా ఉంది
- పేదల పొట్టకొట్టి రూ.48 వేల కోట్ల ప్రజల డబ్బును పందికొక్కుల్లా తిని దోపిడీకి పాల్పడ్డారు
- తిలా పాపం..తలా పిడికెడు అన్నట్లు.. రేషన్ బియ్యం స్మగ్లింగ్ వెనుక ప్రజా ప్రతినిధుల ప్రమేయముంది
- ఈ వ్యవహారంలో కింది నుంచి ఉన్నత స్థాయి వరకు కొంతమంది అవినీతి అధికారుల పాత్ర ఉంది
- ఎవరికి దక్కాల్సిన వాటా వాళ్లకు చేరుతుండటంతో నిఘా వ్యవస్థ పూర్తిగా కళ్లు మూసుకుంది
- మన చెక్ పోస్టుల పని తీరు ఎలా ఉందో అంచనా వేయొచ్చు..
- ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు
- పేదలకు దక్కాల్సిన బియ్యాన్ని అక్రమంగా పోర్టు దాకా ఎలా చేర్చారు?
- మూడేళ్లలో 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యాన్ని ఎలా సేకరించారు? దీని వెనకున్న దొంగలెవరు?
- తీగ లాగితే వెనకున్న డొంక ఎక్కడ ? మిల్లర్ల చేతివాటం ఉందా?
- రేషన్ డీలర్ల మాయాజాలమా?అనునిత్యం తనిఖీల సంగతేంటి?
- పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు కమిటీ వేయాలి
- ప్రపంచానికి అన్నం పెట్టే మన రాష్ట్రాన్ని రేషన్ బియ్యం మాఫియాకు అడ్డాగా మార్చారు
- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపణలు

2లో



**విజయవాడ:** రేషన్ బియ్యం అక్రమంగా విదేశాలకు తరలింపు వెనుక పెద్ద మాఫియా ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఇదో జాతీయస్థాయి కుంభకోణమన్నారు. ఈ మేరకు ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. "పేదల పొట్టకొట్టి రూ.48 వేల కోట్ల ప్రజల డబ్బును పందికొక్కుల్లా తిని దోపిడీకి పాల్పడ్డారు. తిలా పాపం.. తలా పిడికెడు అన్నట్లు.. రేషన్



# పరిష్కార చర్చలు

### రాష్ట్ర విభజన అంశాలపై ఏపీలో తొలిసారి

# అధికారుల కీలక భేటీ

- విభజన చట్టంలోని 9, 10 షెడ్యూల్‌లో సంస్థల ఆస్తుల పంపకాలపై ప్రధానంగా
- పంపకం కాకుండా మిగిలిపోయిన రూ.8వేల కోట్ల అంశంపై చర్చించే అవకాశం
- ఈ ఏడాది జులై 5న తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ప్రజా భవన్ వేదికగా భేటీ
- ఆ భేటీకి కొనసాగింపుగా ఇరు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు సమావేశం

2లో

**అమరావతి:** రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని విభజన అంశాలపై చర్చించేందుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారుల కమిటీ భేటీ అయింది. ఏపీలో తొలిసారి జరుగుతున్న ఈ భేటీలో ఇరు రాష్ట్రాల సీఎస్‌ల నేతృత్వంలో అధికారుల కమిటీ సమావేశమైంది. విభజన చట్టంలోని 9, 10 షెడ్యూల్‌లో సంస్థల ఆస్తుల పంపకాలపై ప్రధానంగా చర్చించనున్నారు. విద్యుత్ బకాయిలు, ఉమ్మడి సంస్థల ఖర్చులను తిరిగి చెల్లించే అంశంతో పాటు విభజన పూర్తికాని సంస్థలకు చెందిన నగదు నిల్వలపైనా చర్చించనున్నారు. పంపకం కాకుండా మిగిలిపోయిన రూ.8వేల కోట్ల అంశంపై చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాది జులై 5న తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి

# సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

**పిటిషన్‌ను స్వీకరించేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది...విజ్ఞప్తులు ఏమైనా ఉంటే హైకోర్టు ముందే చెప్పుకోవాలని స్పష్టం**

**పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం నిరాకరించింది...పాత విషయాలకు కొత్త చట్టాల ప్రకారం కేసులు పెడుతున్నారు**

**ప్రస్తుత దర్యాప్తునకు కూడా సహకరించడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు...సుప్రీంకోర్టు ముందు చాలా విషయాలు గోప్యంగా ఉంచారన్నారు**

**దుర్భాషలు ఉపయోగించే ఎవరైనా చట్టపర పరిణామాలను ఎదుర్కోవాల్సిందే..ఏపీ హైకోర్టును ఆశ్రయించేందుకు ధర్మాసనం రెండు వారాల సమయమిచ్చింది**

**ఢిల్లీ:** వైకాపా సోషల్ మీడియా పూర్వ కన్వీనర్ సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయన పిటిషన్‌ను స్వీకరించేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. విజ్ఞప్తులు ఏమైనా ఉంటే హైకోర్టు ముందే చెప్పుకోవాలని స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై నమోదైన కేసుల్లో తనపై ఉన్న ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని ఇటీవల భార్గవరెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం నిరాకరించింది. సజ్జల భార్గవరెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, ఏపీ ప్రభుత్వం తరఫున మరో సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. పాత విషయాలకు కొత్త



చట్టాల ప్రకారం కేసులు పెడుతున్నారని కపిల్ సిబల్ చెప్పగా.. చట్టాలు ఎప్పటివనేది కాదని.. మహిళలపై చేసిన అసభ్య వ్యాఖ్యలు చూడాలని లూథ్రా వాదించారు. ఈ వ్యవహారంలో భార్గవరెడ్డి కీలక సూత్రధారి అని.. ప్రస్తుత దర్యాప్తునకు కూడా సహకరించడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీంకోర్టు ముందు చాలా విషయాలు గోప్యంగా ఉంచారన్నారు. దుర్భాషలు ఉపయోగించే ఎవరైనా చట్టపర పరిణామాలను ఎదుర్కోవాల్సిందేనని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఏపీ హైకోర్టును ఆశ్రయించేందుకు ధర్మాసనం రెండు వారాల సమయమిచ్చింది.

### సీఎం చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ..

## చర్చంతా వాటిపైనే..

**(మొదటిపేజి తరువాయి)** స్వీకరణ.. రాజ్యసభకు డిసెంబర్ 3 నుంచి 10 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు గడువు డిసెంబర్ 13. డిసెంబర్ 20న పోలింగ్ నిర్వహించి అదే రోజు ఫలితాలను ప్రకటించనుంది ఎన్నికల సంఘం.. కాగా.. ఒక్క రాజ్యసభ అభ్యర్థి విజయం సాధించాలంటే కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం.. ప్రస్తుతం వైసీపీ బలం 11 మాత్రమే. అందువల్ల ఆ పార్టీ రాజ్యసభ బరిలో నిలిచే అవకాశం లేదు. దీంతో మొత్తం రాజ్యసభ స్థానాలు కూటమి పార్టీలకే దక్కనున్నాయి..

## బియ్యం దొంగలెవరు?

**(మొదటిపేజి తరువాయి)** బియ్యం స్మగ్లింగ్ వెనుక ప్రజా ప్రతినిధుల ప్రమేయముంది. ఈ వ్యవహారంలో కింది నుంచి ఉన్నత స్థాయి వరకు కొంతమంది అవినీతి అధికారుల పాత్ర ఉంది. ఎవరికి దక్కాల్సిన వాటా వాళ్లకు చేరుతుండటంతో నిఘా వ్యవస్థ పూర్తిగా కళ్లు మూసుకుంది. గడిచిన మూడేళ్లలో రాష్ట్రంలోని పోర్టుల నుంచి 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా రవాణా జరిగిందంటే.. మన చెక్ పోస్టుల పని తీరు ఎలా ఉందో అంచనా వేయొచ్చు.. ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. పేదలకు దక్కాల్సిన బియ్యాన్ని అక్రమంగా పోర్టు దాకా ఎలా చేర్చారు? మూడేళ్లలో 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యాన్ని ఎలా సేకరించారు? దీని వెనకున్న దొంగలెవరు? రూ.48 వేల కోట్లు ఎవరెవరు తిన్నారు ? అప్పటి ప్రభుత్వ పెద్దలకు బియ్యం మాఫియాతో సంబంధాలు ఉన్నాయా ? తీగ లాగితే వెనకున్న డొంక ఎక్కడ ? మిల్లర్ల చేతివాటం ఉందా? రేషన్ డీలర్ల మాయాజాలమా?అనునిత్యం తనిఖీల సంగతేంటి? పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు కమిటీ వేయాలి. అవసరమైతే కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐతో విచారణ జరిపించాలి. ప్రపంచానికి అన్నం పెట్టే మన రాష్ట్రాన్ని రేషన్ బియ్యం మాఫియాకు అడ్డాగా మార్చారు. ఈ వ్యవహారంలో నిజాలు నిగ్గు తేల్చాలి"అని షర్మిల డిమాండ్ చేశారు.

### రాష్ట్ర విభజన అంశాలపై ఏపీలో తొలిసారి

## అధికారుల కీలక భేటీ




**(మొదటిపేజి తరువాయి)** హైదరాబాద్‌లోని ప్రజా భవన్ వేదికగా భేటీ అయిన విషయం తెలిసిందే. ఆ భేటీకి కొనసాగింపుగా ఇరు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో ఏపీ నుంచి సీఎస్, ఆర్థిక శాఖ కార్యదర్శి, హోంశాఖ కార్యదర్శి, ఎక్సైజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి, జెన్‌కో సీఎండీ, వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ హాజరు కాగా.. తెలంగాణ నుంచి సీఎస్, ఆర్థిక, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు.

### ఆరోగ్య ఉత్సవాలకు సీఎం

## రేవంత్ శ్రీకారం..

**213 అంబులెన్సులు ప్రారంభం**

**ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఆరోగ్య ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు.**



**హైదరాబాద్:** ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ మార్గ్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో 108, 102 వాహనాలకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. 108 సర్వీసుల కోసం 136 అంబులెన్సులు, 102 సర్వీసుల కోసం 77 అంబులెన్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను ఇతర మంత్రులు, నేతలతో కలిసి సీఎం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో 28 పారామెడికల్, 16 నర్సింగ్ కాలేజీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. 33 ట్రాన్స్‌జెండర్ల క్లీనిక్‌లను ప్రారంభించడంతో పాటు 442 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, 24మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు నియామక పత్రాలు అందజేశారు. మైత్రి ట్రాన్స్ క్లీనిక్‌లు ప్రతి గురువారం సేవలందించనున్నాయి. కొత్తగా ప్రారంభించిన వాటితో కలిపి రాష్ట్రంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల సంఖ్య 37కి పెరిగింది.

## కూరగాయల వ్యాపారులపైకి దూసుకెళ్లిన లారీ..

**10 మంది దుర్మరణం**

**పలువురి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. స్థానికుల సమాచారం మేరకు క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి చేర్చించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.**



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలో లారీ బీభత్సం సృష్టించింది. వేగంగా వెళ్తున్న లారీ అదుపు తప్పి కూరగాయల వ్యాపారులపైకి దూసుకెళ్లింది. ఈ ఘోర ప్రమాదంలో పది మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా తెలిసింది. పలువురి పరిస్థితి విషమంగా ఉందని సమా చారం. స్థానికుల సమాచారం మేరకు క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి చేర్చించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. చేవెళ్ల మండలం ఆలూర్ గేట్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## 'డిప్యూటీ సీఎం రేసులో లేను'

**- ఏక్‌నాథ్ శిందే కుమారుడు**

**తాను డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరిస్తానని వస్తున్న వార్తలు అవాస్తవమని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే కుమారుడు శ్రీకాంత్ శిందే పేర్కొన్నారు.**

మహారాష్ట్రలో ఏర్పడబోయే నూతన ప్రభుత్వంలో తాను డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరిస్తానని వస్తున్న వార్తలు అవాస్తవమని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే కుమారుడు శ్రీకాంత్ శిందే పేర్కొన్నారు. మహాయుతి ప్రభుత్వం కొలువుదీరడానికి ముందు రకరకాల వదంతులు వ్యాపిస్తున్నాయని.. అవన్నీ నిరాధారమైనవని అన్నారు. అనారోగ్యం కారణంగానే ఏక్‌నాథ్ శిందే విశ్రాంతి తీసుకుంటున్నారని తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. "లోక్‌సభ ఎన్నికల తర్వాత కేంద్ర మంత్రి అయ్యే అవకాశం వచ్చింది. కానీ, పార్టీ కోసం పనిచేయాలని భావించి ఆ పదవిని నిరాకరించాను. పదవి కావాలనే కోరిక నాకు లేదు. రాష్ట్ర ప్రభుత్వంలో ఎటువంటి మంత్రి పదవి రేసులో లేనని మరోసారి స్పష్టం చేస్తున్నా. శివసేనతోపాటు నా లోక్‌సభ నియోజకవర్గ ప్రజల కోసం పనిచేస్తా. కనీసం ఇప్పటికైనా నా గురించి చర్చలు ఆగిపోతాయని ఆశిస్తున్నా" అని శ్రీకాంత్ శిందే పేర్కొన్నారు.

**బంగ్లాలో ఆందోళనలు.. మన ప్రధాని జోక్యం చేసుకోవాలి: దీదీ**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించినప్పటికీ.. నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో మహాయుతి కూటమి తీవ్ర జాప్యం చేస్తోంది. కూటమి పార్టీలకు పదవుల కేటాయింపు కొలిక్కి రాకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ముఖ్యంగా సీఎం పదవి దేవేంద్ర ఫడణవీస్‌కు ఖరారైన నేపథ్యంలో డిప్యూటీ సీఎం పదవి శిందే కుమారుడు శ్రీకాంత్‌కు (ప్రస్తుతం ఎంపీ) ఇవ్వనున్నారనే వార్తలు వినిపించాయి. వీటిపైనే తాజాగా శ్రీకాంత్ శిందే స్పందించారు. కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందేకు భాజపా నేత దేవేంద్ర ఫడణవీస్ ఫోన్ చేసి పరామర్శించినట్లు సమాచారం. మరోవైపు భాజపా శాసనసభా పక్ష నేతను ఎన్నుకునేందుకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం పార్టీ పరిశీలకులుగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీలను నియమించినట్లు భాజపా ఓ ప్రకటనలో తెలిపింది.

## లిక్కర్ షాపులే వీరి టార్గెట్..

**కన్నేస్తే సరుకు క్షణాల్లో హాంఫట్..**

**జల్సాలకు కోసం దొంగతనాలు అలవాటు పడ్డ దొంగలు, రేకుల షెడ్డుతో ఏర్పాటు చేసిన దుకాణాలను టార్గెట్ చేస్తూ దొంగతనాలు చేస్తూ పోలీసులకు చిక్కకుండా..**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో గత నెల ఒకేసారి మూడు మద్యం దుకాణాల్లో చోరీ చేసి పోలీసులకు సవాల్ విసిరిన దొంగలను ఎట్టకేలకు పట్టుకున్నారు. ఎమ్మిగనూరు సీఐగా ఎవరు నూతనంగా బాధ్యతలు చేపట్టినా.. మరుసటి రోజే పట్టణంలో దొంగతనం చేసి దొంగలు సదరు సీఐకు స్వాగతం పలికే



వారు. అదే విధంగా గత నెలలో నూతనంగా సీఐగా బాధ్యతలు చేపట్టిన సీఐ శ్రీనివాసులుకు రెండో రోజే మూడు మద్యం దుకాణాల్లో దొంగలు చోరీ చేసి, నగదు అపహరించి సవాల్ విసిరారు. ఆయా ఘటనలపై కేసు నమోదు చేశారు పోలీసులు. ఇక ఈ అంశాలను సీరియస్‌గా తీసుకున్న సీఐ శ్రీనివాసులు.. ఘటన స్థలాన్ని పరిశీలించి, సీసీ కెమెరాలో రికార్డ్ అయిన దృశ్యలను చెక్ చేసి, దర్యాప్తు మొదలు పెట్టారు. అప్పటి నుండి దొంగలపై నిఘా పెట్టిన పోలీసులు ఎక్కడికి అక్కడ సిసి కెమెరాలలో దొంగలను పసిగడుతున్నారు. వారు మరోసారి ఎమ్మిగనూరులో దొంగతనం చేయాలని వస్తున్నట్టు గుర్తించి, ఊరి శివారులో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఇద్దరు దొంగలు బైక్‌పై వస్తుండగా పోలీసులు వారిని గుర్తించి అరెస్ట్ చేసారు. వారి వద్ద నుంచి దొంగతనంకు ఉపయోగించిన సామాగ్రి, 71 వేల నగదు, ఓ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఒక దొంగ మంగళగిరికు చెందిన మణికంఠ రెడ్డి,మరొకడు వినుకొండకు చెందిన వెంకట్ రెడ్డిగా పోలీసులు గుర్తించారు. మణికంఠపై మంగళగిరిలో గతంలో 18 కేసులు ఉన్నాయని సీఐ శ్రీనివాసులు తెలిపారు.

## ఆ గ్రామంలో మందుబాబులకు నో ఎంట్రీ..


**చుక్క వేస్తే చుక్కలు చూడాల్సిందే..**

అదో చిన్న గ్రామం. కానీ వారు తీసుకున్న నిర్ణయం చాలా గొప్పది. గ్రామం అంత కలిసి ఒకే మాటమీద 12 సంవత్సరాలుగా ఉండడం అంత ఆశమాషీ వ్యవహారం కాదు. వాళ్ల నిర్ణయం వల్ల చాలా వరకు గొడవలు తగ్గాయి. ఇంతకీ అది ఏ గ్రామం. వాళ్ళు తీసుకున్న నిర్ణయం ఏంటో తెలియాలి అంటే మీరు ఈ స్టోరీ చదవాల్సిందే. మెదక్ జిల్లా అల్లదుర్గ్ మండలంలోని కాగిదంపల్లి గ్రామం గత కొన్ని రోజులుగా ఆ గ్రామం ఎన్నో గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది..గత 12 ఏళ్లుగా ఈ గ్రామంలో పూర్తిగా మద్యపాన నిషేధం అమలు జరుగుతోంది. మద్యం తాగినా, విక్రయించినా జరిమానాతో పాటు ఇతర శిక్షలు వేస్తామని, గ్రామస్థులు అందరూ కలిసి దృఢ నిశ్చయం తీసుకున్నారు. నిర్ణయం తీసుకోవడమే కాదు.. ఆ నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు. గ్రామంలో ఒకవేళ ఎవరికైనా అలవాటు ఉంటే, అది మానుకునే వరకు ఇతర గ్రామాల్లో సేవించాలని నిబంధనలు విధించారు. ఇక ఆ గ్రామంలో ఎక్కడైనా మద్యం సీసా కనబడితే, సాయంత్రం రచ్చ బండ దగ్గర పంచాయితీకి రావాల్సిందేనని హెచ్చరికలు కూడా జారీ చేశారు. పన్నెండేళ్ల క్రితం గ్రామంలో పూర్తిగా మద్యపానాన్ని నిషేధించాలని, గ్రామపెద్దలు మూకుమ్మడిగా నిర్ణయం తీసుకున్నారు. దీనికి ఇప్పటికి గ్రామస్థులందరూ కట్టుబడి ఉండాలని తీర్మానించుకున్నారు. ఈ నిర్ణయం తీసుకుని 12 ఏళ్లు పూర్తయ్యింది. అయినా వారి నిర్ణయంలో ఎటువంటి మార్పు రాకపోగా.. గ్రామస్థులు అందరు ఏకతాటిపై నడుస్తూ సోదరభావంతో ముందుకెళ్తున్నారు. కాగిదంపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని మరో మూడు గ్రామాల ప్రజలు మద్యపాన నిషేధాన్ని తూచాతప్పక పాటిస్తున్నాయి. అప్పాజీపల్లిలో మద్యపానం సేవించడం వల్ల గొడవలు పెరిగిపోతున్నాయనే కారణంగా నిషేధానికి మూకుమ్మడి తీర్మానానికి నిర్ణయం తీసుకున్నారు. ఇక్కడ మద్యం విక్రయిస్తే రూ. 2 లక్షల జరిమానాతో పాటు, సమాచారం ఇచ్చిన వారికి 5 వేల నజరానా ప్రకటించుకున్నారు. నేటికీ అదే మాదిరిగా మద్యపాన నిషేధం సజావుగా సాగుతుండడంతో నేరాలు తగ్గుముఖం పట్టాయని గ్రామస్థులు అంటున్నారు..నేటి యువత ఎక్కువ శాతం జల్సాలకు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మరో వైపు కాగిదంపల్లి గ్రామంలో మద్యం షాపులు కూడా లేకపోవడంతో, ఆ దిశగా వారి ఆలోచనలు కూడా వెళ్లడం లేదు. బయటకు వెళ్లినప్పుడు వారి పనులు చూసుకుని సమయానికి తమ ఇళ్లకు చేరుతున్నారు. నేటి తరానికి ఆనాటి పెద్దల తీర్మానం ఎంతగానో ప్రయోజనం చేకూర్చింది. గ్రామస్థులందరూ పూర్తిగా తమ పనుల్లో నిమగ్నమవ్వడంతో ఆర్థిక ఇబ్బందులు తగ్గిపోయాయి. సాయంత్రం కాగానే, పెద్దలందరూ రచ్చబండ వద్ద కలిసి కష్టసుఖాలు మాట్లాడు కుంటారు. అందుకే తమ గ్రామం చుట్టు పక్కల ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్థులు చెబుతున్నారు. కాగిదంపల్లి గ్రామ పెద్దల ఆలోచనలతో బీజం వేసుకున్న మద్యపాన నిషేధం భవిష్యత్ తరాలకు మార్గ నిర్దేశాలుగా మారుతున్నాయి. రాష్ట్రంలో ఉన్న మిగతా గ్రామాలు కూడా కాగిదంపల్లిని ఆదర్శంగా తీసుకుంటే రాష్ట్రంలోనూ క్రైం రేటు కూడా తగ్గే అవకాశమూ లేకపోలేదు. ఏది ఏమైనా కాగిదంపల్లిని చూసి అల్లాదూర్ మండలంలోని అప్పాజీపల్లి, బైరందిబ్బ, ముస్లాపూర్, రాంపూర్‌తో పాటు మరికొన్ని గ్రామాలు మద్య నిషేధంలో పాల్గొంటున్నాయి.

# ఆకట్టుకుంటున్న వరి కంకుల అలంకరణలు..

**అన్నదాతలు పండించే ఆహార ఉత్పత్తుల్లో ధాన్యం మొదటి స్థానంలో ఉంటుంది. వరి పంట చేతికొచ్చిన సమయంలో గతంలో సంక్రాంతి పండుగ వచ్చేది. కాలక్రమంలో పంటల సాగులో కొన్ని మార్పులు వచ్చిన సాగుదారులకు పంట ఇంటికొచ్చిన రోజే పెద్ద పండుగ. గుంటూరు జిల్లాలో డెల్టా ప్రాంతంలో వరి విస్తారంగా పండిస్తారు. పంట కోతకొచ్చిన సమయంలో కొన్ని...**

కొత్త పంట ఇంటికి వచ్చిందంటే రైతులకు ఎనలేని సంతోషం. పంట చేతికొచ్చిన రోజే పండుగ అనుకోవడం, సంబరంగా ఆ రోజును జరుపుకోవడం అన్నదాతలు ఎప్పటి నుంచో చేస్తున్నారు. తాము పండించిన పంటను దేవదేవుళ్లకు నైవేద్యంగా సమర్పించే వారు కొందరైతే మరికొందరు ఆ పంటలతో తమ ఇంట్లో అలంకరణలు చేసుకునే వారు మరొకొందరు. అయితే ఎప్పుడైతే ప్లాస్టిక్ వస్తువుల తయారీ మార్కెట్‌ను ముంచెత్తిందో అప్పటి నుంచి పంటలను ఇళ్ల అలంకరణగా వాడుకునే అలవాటు తప్పింది. ప్రస్తుతం రైతులు మాత్రం వ్యవసాయ ఉత్పత్తులను తమ ఇళ్ల అలంకరణ కోసం ఉపయోగించుకుంటున్నారు. అన్నదాతలు పండించే ఆహార ఉత్పత్తుల్లో ధాన్యం మొదటి స్థానంలో



ఉంటుంది. వరి పంట చేతికొచ్చిన సమయంలో గతంలో సంక్రాంతి పండుగ వచ్చేది. కాలక్రమంలో పంటల సాగులో కొన్ని మార్పులు వచ్చిన సాగుదారులకు పంట ఇంటికొచ్చిన రోజే పెద్ద పండుగ. గుంటూరు జిల్లాలో డెల్టా ప్రాంతంలో వరి విస్తారంగా పండిస్తారు. పంట కోతకొచ్చిన సమయంలో కొన్ని వరి కంకులను విరిచి వాటితో ఇంటి గుమ్మాలను అలంకరణ చేస్తుంటారు. గతంలో ఈ పద్ధతి విరివిగా ఉండేది. అయితే గత కొంతకాలంగా ఈ అలవాటును రైతులు మర్చిపోయారు. ప్లాస్టిక్ వస్తువులు ఇంటిని ముంచెత్తుతున్న తరుణంలో వరి కంకులతో అలంకరణ అనేది లేకుండా పోయింది. తిరిగి వరి కంకులతో అలంకరణ చేయడం మళ్లీ మొదలైంది. కొల్లిపర మండలంలోని రైతులు కొత్త వరి కంకులతో వివిధ అలంకరణలు చేస్తున్నారు. తుమూలూరుకు చెందిన సుజాత అనే మహిళ తన పంట చేతికొచ్చిన సమయంలోనే కొత్త వరి కంకులతో వివిధ అలంకరణలు చేసి ఇంటి గుమ్మాలను అలంకరించారు. గతంలో అయితే ఇలా కంకులను కట్టడం వెనుక పక్షుల ఆహారంగా కూడా ఉపయోగపడాలనే ఉద్దేశం ఉండేది. ప్రస్తుతం అలాంటి ఉద్దేశాలు లేకపోయిన తాము కష్టించి పండించే పంట ఇంటికొచ్చే సమయంలో ఈ విధంగా అలంకరణలు చేయడం సంతోషంగా ఉందని సుజాత తెలిపారు. ఎప్పుడో కనుమరుగై పోయిన సాంప్రదాయాన్ని తిరిగి తీసుకొచ్చిన సుజాతను పలువురు అభినందిస్తున్నారు.

### టీడీపీ జనసేన బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చాక

# అభివృద్ధి పరుగులు పెడుతోంది

**ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**


**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రజలు జగన్ హయాంలో చాలా ఇబ్బందులు పడ్డారన్నారని టీడీపీ జనసేన బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చాక



అభివృద్ధి పరుగులు పెడుతోందని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. సోమ వారం నాడు కంచికచర్ల జుజ్జూరు రోడ్డు అభివృద్ధి పనులను పరిశీ లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక సీఎం చంద్రబాబు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో గత ఐదేళ్లలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉండేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు 4500 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలియజేశారు. గతంలో కంచికచర్ల జుజ్జూరు రోడ్డు చాలా అధ్వానంగా ఉండేదని ప్రజలు, ప్రయాణికులు వైసీపీ విధానాలతో ఎన్నో ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, రహదారులకు మరమ్మతులను వేగవంతంగా చేస్తున్నామన్నారు. ప్రజల ఆశయాలు నెరవేర్చడానికి అనునిత్యం పని చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక గ్రామ మండల పార్టీ నేతలు పాల్గొన్నారు.

## బస్సులు సక్రమంగా నడపండి- ఏఐఎస్ఎఫ్


**రాయదుర్గం డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** విద్యార్థులకు సక్రమంగా నడపాలని ఏ ఐ ఎస్ ఎఫ్ డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలో ఏఐఎస్ఎఫ్ నియోజవర్గ అధ్యక్షులు



శివకుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు బడి బస్సులు లేక చాలామంది విద్యార్థులు చదువుకు దూరంగా అయ్యే పరిస్థితి ఉందన్నారు , గతంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎన్ని ధర్నా కార్యక్రమాలు చేసిన అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు, విద్యార్థులకు సమయానికి బస్సులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు మండపడ్డారు, ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇచ్చినవాళ్లు అవుతారని తెలిపారు, బస్సులు సౌకర్యం లేకపోవడంతో ఏడు గంటలకి ఇంటి నుంచి బయలుదేరితే సాయంత్రం 8 గంటల వరకు వెళ్లే పరిస్థితి రాయదుర్గంలో నెలకొంది అన్నారు, పదవ తరగతి విద్యార్థులను మహిళా విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు సమయానికి సక్రమంగా బస్సు నడపాలని కోరారు, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు, ఈ కార్యక్రమంలో అభిషేక్ మున్నా ప్రదీప్ భీమేష్ జగదీష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ సమస్యలపై చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు కి వినతి పత్రం అందజేసిన

# శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్02 సూర్య న్యూస్** విజయవాడ ఆర్టీసీ చైర్మన్ కార్యాలయంలో జగ్గయ్యపేట ఆర్టీసీ డిపో సమస్యలపై ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ని మర్యాదపూర్వకంగా కలిసి కొత్త బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా బస్టాండ్ లోను డిపో లోను ప్రజలకు ఆర్టీసీ ద్వారా మెరుగైన సేవలు అందించాలని వినతి పత్రాన్ని అందజేసిన శాసనసభ్యులు ఏపీ పిఎసి సభ్యులు టిడిపి జాతీయ కోశాధికారి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తాతయ్య తో పాటు గింజుపల్లి రమేష్ కళ్యాణం కృష్ణారావు కళ్యాణం మురళి కాసరగడ్డ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

### బొల్లినేని సురేంద్ర మృతి పార్టీకి తీరని లోటు

# ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

**ఉదయగిరి డిసెంబర్02 సూర్య న్యూస్ :** టిడిపి రాష్ట్ర రైతు సంఘ కార్యనిర్వహణ అధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు కుమారుడు నందమూరి బాలకృష్ణ అభిమాని




సోషల్ మీడియా సైనికుడు టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు, బొల్లినేని సురేంద్ర మృతి పార్టీకి తీరని లోటని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అభివర్ణించారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సోమవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ, కలిగిరి మండలం పెదపాడు గ్రామానికి చెందిన బొల్లినేని సురేంద్ర పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేసేవారు అన్నారు. చిన్న వయసులోనే అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని, ఆయన ఏ లోకంలో ఉన్న ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా వారి కుటుంబానికి అండగా ఉంటానన్నారు.

# ఉయ్యాలవాడ విగ్రహ ఏర్పాటుకు సహకరించండి

**ఎమ్మెల్సీకి రెడ్డి సంఘం నాయకుల వినతి**

**పులివెందుల డిసెంబర్ 02సూర్య న్యూస్ :** పులివెందుల పట్టణం లో నూతనంగా ఏర్పాటు చేయదలచిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని



రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని కోరారు. ఈ సందర్భంగా సోమవారం భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఉయ్యాలవాడ ప్రతిమను రాంగోపాల్ రెడ్డికి అందజేశారు. పులివెందుల నియోజకవర్గంలో ఎక్కడ కూడా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని కాబట్టి ఈ ప్రాంతంలో విగ్రహాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేయదలిచామని పులివెందులలో పట్టణంలోని ఏదో ఒక కూడలిలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాయలసీమ కన్వీనర్ జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతంలో సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం

## ఘనంగా ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ సిల్వర్ జూబ్లి వేడుకలు

**ఏలూరు/పెదవేగి డిసెంబర్ 02సూర్య న్యూస్ :** విజన్ లైన్స్ క్లబ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు పెదవేగి లో నూతనం గా నిర్మించిన ఎస్ ఎం సి హాస్పిటల్స్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పేదవేగి లో కార్పొరేట్ స్థాయిలో నిర్మించిన ఎస్ ఎమ్ సి సూపర్ మల్టి స్పెషాలిటీ ఆసుపత్రి ని ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ పి విజయ్ కుమార్ రాజు ప్రారంభించారు,ఎస్ ఎమ్ సి .విద్యా సంస్థల చైర్మన్ అండ్ పౌండర్ ఫాదర్ డొమినిక్ చుక్కా,ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ అవినాష్ రాజు చుక్కా,ఎస్ ఎమ్ సి పాఠశాల,మరియు ఎస్ ఏం సి హాస్పిటల్స్ ఆర్గనైజింగ్ డైరెక్టర్ పావని చుక్కా నేతృత్వం లో నిర్మించిన ఎస్ ఎమ్ సి హాస్పిటల్స్ లో మొదటి సారిగా సిల్వర్ జూబ్లి వేడుక లు జరిగాయి, ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ 25ఏళ్లుగా సమాజానికి అందించిన సేవలను క్లబ్ ప్రతి నిధులు వివరించారు,పెదవేగి లో అత్యాధునిక సౌకర్యాలతో కార్పొరేషన్ స్థాయిలో నిర్మించిన మల్టి స్పెషాలిటీ ఆసుపత్రి లో స్పెషల్ వార్డ్ సౌకర్యాలు, అత్యాధునిక వైద్య పరికరాల తో వైద్య సేవలు అందించ నున్నట్టు వివరించారు,ఈ హాస్పిటల్స్ లో సిల్వర్ జూబ్లి వేడుకల నిర్వహించు కోవడం ఆనందం గా ఉందని విజయ్ కుమార్ రాజు అన్నారు, ఎస్ ఎమ్ సి హాస్పిటల్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి,పావని అవినాష్ రాజు చుక్కా దంపతుల ముద్దుల తనయ చుక్కావంశపు చదువుల తల్లి డాక్టర్ తానియా రాజ్ ఎస్ ఎమ్ సి హాస్పిటల్ ప్రధాన వైద్య రాలుగా






వైద్య సేవలు అందించనున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు దయాబెటిక్,క్యాన్సర్,న్యురాలజి వంటి వ్యాధులకు ప్రత్యేక వైద్యులతో వైద్య సేవలు ఈ హాస్పిటల్స్ లో అందుబాటు లో ఉంటాయని తెలిపారు. ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ ప్రతినిధులు సిల్వర్ జూబ్లి వేడుకల సందర్భంగా 27 మంది నూతన సభ్యుల కు క్లబ్ ప్రతినిధులు సభ్యత్వం కల్పించారు, ఈ లైన్స్ క్లబ్ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు మహిళా సాధికారత దిశగా సుమారు 5వేల మంది నిరుపేద, మధ్య తరగతి మహిళలకు ఉపాధి అవకా శాలు పొందేలా కుట్టు శిక్షణ,కంప్యూటర్ శిక్షణల్లో నైపుణ్యం అందించి మహిళల కు మెరుగైన ఆర్థిక పరిస్థితి కల్పించడమే కాక కనీస జీవన ప్రమాణాలను చేరుకునే లా తీర్చి దిద్దిన అవినాష్ రాజుని ప్రతినిధులు అభినందించారు. ఏలూరు విజన్ లయన్స్ క్లబ్ ద్వారా ,వైద్య శిబిరాలు నిర్వహిస్తూ,విద్యార్దులకు ప్రోత్సాహక స్కాలర్ షిప్స్ వంటి ఎన్నోసేవా కార్య క్రమాలు లైన్ అవినాష్ రాజ్ నేతృత్వం లో నిర్వహించ డం గర్వకారణమని చెప్పారు, ఈ కార్య క్రమానికి ఏలూరు విజన్ విజన్ లైన్స్ క్లబ్ గవర్నర్ లైన్స్ పీ విజయ్ కుమార్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొనీ మాట్లాడుతూ ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ ఆద్వర్యం లో సాధ్యం కానీ సేవలు సమాజానికి అందించి జిల్లాలో ప్రథమ స్థానం దక్కించుకుందన్నారు.ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ ద్వారా కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసి సుమారు 4800 మంది మహిళలకు కుట్టు మిషన్,లు 2500మంది నీరు పేద విద్యార్థినులకు సైకిళ్ళు అందించి ఏలూరు క్లబ్ నిర్వహించే ఉన్నత సేవల ను చాటి చెప్పారని విజయ్ కుమార్ రాజు అన్నారు,ఈ సందర్భం గా ఎస్ ఎం సి హాస్పిటల్స్ భాద్యతలు నిర్వహించ నున్న డాక్టర్ తానియ రాజ్ కి క్లబ్ ప్రతినిధులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

### అమిత్ షాను కలిసిన

# ఎంపీ వల్లభనేని బాలచౌరి

**కృష్ణా బ్యూరో /మచిలీపట్నం డిసెంబర్ 02 సూర్య న్యూస్** ఢిల్లీలో కేంద్ర హెూం వ్యవహారాల మంత్రి శ్రీ అమిత్ షా గారిని మర్యాద పూర్వకంగా కలిసి, ఇటీవల



మహారాష్ట్ర లో జరిగిన ఎన్నికలలో విజయం సాధిం చినందుకు అభినందనలు తెలియ జేసిన మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభ నేని బాలశౌరి. ఈ సందర్భం గా అమిత్ షా తో మాట్లాడుతూ మహారాష్ట్ర లో జనసేన అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రచారం నిర్వహించిన అన్ని ప్రాంతాలలో తమ అభ్యర్థులు విజయం సాధించారని, పవన్ కళ్యాణ్ కు అక్కడి ప్రజలలో గల ఆదరణ వల్ల మా గెలుపు లో అయన కూడా భాగ మాయ్యారని , పవన్ కళ్యాణ్ మంచి క్రౌడ్ పుల్లర్ అని అయన తెలిపారు. ఇందుకు ఎంపీ బాలశౌరి కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియ చేస్తూ, త్వరలో ఢిల్లీలో జరగబోయే ఎన్నికలలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

### చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల

# పేదలకు దుప్పట్లు పంపిణీ



**దుత్తలూరు డిసెంబర్ 02 సూర్య న్యూస్** మండలంలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఎర్రకురవ గూడెం గ్రామాలలోని అడవులలో నివసిస్తున్నటువంటి గూడెంలోని పేదలకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా పాస్టర్ ఎం అశోక్ కుమార్ పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయాలని ఈఎంసీ ఫౌండేషన్ వారికి తెలియజేయడం ద్వారా ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ పాస్టర్ అశోక్ కుమార్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ మేరకు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, శీతాకాలం సందర్భంగా చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల, వృద్ధులుగా ఉన్న వారికి చెంచులకు దుప్పట్లు పంపిణీ చేశామని అన్నారు.

### పాఠశాలలకు సమగ్ర ప్రగతి పత్రాల,

# మొక్కల పంపిణీ

**తాళ్ళపూడి డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల ప్రగతిని నమోదు చేయుటకు సమగ్ర ప్రగతి పత్ర లను అన్ని పాఠశాలల అందరి విద్యార్థులకు పంపిణీ చేయుటకు సోమవారం వేగేశ్వరపురం ఉన్నత పాఠశాల వద్ద అందరి ప్రధానో పాధ్యాయులకు అందజేశారు మొత్తం 3144 విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రనోపాధ్యాయులకు ఎంఈఓ1 & 2 అందజేశారు ఈ ప్రగతి పత్రంలో విద్యార్థుల మార్కులతో పాటు గుర్తింపు చిహ్నాలు, ఆధార్ నంబర్, అపార్





నంబర్, మొబైల్ నంబర్ మొదలైన సమగ్ర వివరాలు ఉండేలా ప్రగతి పత్రాన్ని రూపొందించారు వీటితో పాటు అన్ని పాఠశాలలకు రెండేసి, మొక్కలు పెంచే స్థలం ఎక్కువగా ఉన్న వారికి 6 మునగ మొక్కలు వంతున మొత్తం 100 మొక్కలు పంపిణీ చేశారు ప్రగతి పత్రాలను మెగా పేరెంట్స్ మీటింగ్ రోజున విద్యార్థులకు పూర్తి సమాచారాన్ని నింపిన ప్రగతి పత్రాలు అందించాలని, అదే రోజున హాజరైన తల్లిదండ్రులతో మొక్కలు నాటించి మొక్కలను విద్యార్థులకు దత్తత ఇచ్చి వాటిని సంరక్షించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని ఎంఈఓ 1 సి హెచ్ బాలామణి ప్రధానోపాధ్యాయులకు సూచించారు ఎంఈఓ 2 నెహ్రూజి కూడా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పిలు పద్మావతి, భవాని ఉన్నారు .

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**కొవ్వూరు/తాళ్ళపూడి డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** కొవ్వూరు అసెంబ్లీ పరిధిలో ఉన్నతాళ్లపూడి మండలం లోని గజ్జరం గ్రామంలో 1.కాకర్ల బేబీ-42,918/- 2.రాయుడు రామకృష్ణ-1,18,013/- అనువార్లకు మరియు కొవ్వూరు మండలంలోని చిడిపి గ్రామంలో పాలడుగుల అభిరామ్ చౌదరి - 2,57,444/- కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కాబడిన CMRF చెక్కులను అందజేసిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు,టుమెన్ కమిటీ మెంబర్స్ మరియు టీడీపీ జనసేన బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ఏర్పాటు సరే..పంట పొలాల్లో వర్షపు నీరే..!

## నష్టాల బాటలో రైతులు..!

**రాయదుర్గం డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** అనంతపురం- రాయదుర్గం ప్రధాన రాష్ట్ర జాతీయ



రహదారిని 2018 లో ప్రారంభించి 2024 లో రహదారి నిర్మాణ పనులు పూర్తి చేశారు. రాయదుర్గం మండలంలో ని 74 ఉడేగోళం గ్రామ సమీపంలో ఆర్ డి టి స్వచ్ఛంద సంస్థ కార్యాలయం ఎదురుగా తాతప్ప కుమారులు నాగరాజు, చంద్రశేఖర్, కుమార్, బసవరాజ్ శంకర్,అనే రైతు లు మూడు ఎకరాల సర్వే నంబర్ 120- 121లో పూర్వపు తమ తాతల ఆస్తులు లో పంటలు సాగు చేసి జీవనం సాగించేవారు.రోడ్డు నిర్మాణం కోసం గతంలో లేఖాన్ కంపెనీ నిర్వాహకులు హడావిడిగా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేశారు. తమ తోటలోనికి నీరు రాకుండా సైడ్ వాల్ కట్టిస్తామని ఒప్పందం చేశారు.అయితే ఏళ్ళు గడిచిన పంట పొలాల్లోకి రోడ్లపై వర్షపు నీరు రాకుండా పటిష్టమైన రాతి గోడలు నిర్మించడంలో లేకాన్ కంపెనీ నిర్లక్ష్యపు ధోరణి అవలంబిస్తుందని రైతులు మండిపడ్డారు. గతంలో



సంవత్సరంలో తమ జీవరాధారమైన మూడు ఎకరాల పొలంలో దాదాపు 5 మంది రైతులు పంట పొలాలను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా ప్రతి ఏటా వర్షపు కాలంలో రోడ్లో ఉన్న వర్షపు నీరంతా పంట పొలాలపై చేరి పంటలన్నీ నాశనం అయితున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాయదుర్గం తాసిల్దార్ కార్యాలయంకు, కళ్యాణ్ దుర్గం ఆర్డీవో కు, జిల్లా కలెక్టర్ కు తమ సమస్యను పరిష్కరించాలంటూ ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణపు దశలో లెకాన్ కన్స్ట్రన్ కంపెనీ నిర్వహణ రోడ్డు నిర్మాణం పంట పొలాల్లో నీళ్లు రాకుండా వాళ్ళు కట్టిస్తామని హామీ ఇచ్చారు .అయితే ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి అధికారులకు మామూలును అప్పజెప్పుతు తమకు అన్యాయం చేశారని రైతులు మండిపడ్డారు.ఏడాదిలో రెండుసార్లు పంటలు సాగు



చేసుకుంటూ తమ జీవనాధారమైన రెండు మూడు ఎకరాల బోరు బావులు కింద వ్యవసాయం చేస్తున్న పంట పొలాలు నాశనం అవుతున్నాయన్నారు,ఏర్పాటుచేసినా ప్రధాన రహదారిపై ప్రవహించే నీటి ప్రభావంతో పంటలు జలమయమవు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు పలుమార్లు తమ గోడును విన్నపించుకున్న పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జాతీయ రహదారి కన్స్ట్రక్షన్ నిర్వాహకులు తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. తమకు న్యాయం జరగకపోతే కుటుంబ సమేతంగా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆత్మహత్య కూడా వెనకాడమని తమ ఆవేదనను వెలిబుచ్చారు.

సూర్య
మంగళవారం 03 డిసెంబర్, 2024

## ఎన్టీఆర్ స్ఫూర్తితో అన్న క్యాంటీన్లు...
# జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**ఈవారం దాత ఇనప కోళ్ల సంజీవరావు**

**కాకినాడ బ్యూరో /జగ్గంపేట డిసెంబర్ 02 సూర్య న్యూస్** స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేజ్యోతుల నెహ్రూ



నేతృత్వంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ వారం గండేపల్లి గ్రామానికి చెందిన ఇనప కోళ్ల సంజీవరావు ఆర్థిక సహాయంతో ఈవారం అన్న క్యాంటీన్లో ఉచిత అన్నదానం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై పేదలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్, ఎస్వీఎస్ లు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ నేతృత్వంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత అన్న క్యాంటీన్ ఈ వారం గండేపల్లి గ్రామానికి చెందిన ఇనప కోళ్ల సంజీవరావు ఆర్థిక సాయంతో ఈ అన్నదానం నిర్వహించామని జగ్గంపేటలో అన్న క్యాంటీన్ ప్రభుత్వం ఏర్పాటు చేసే వరకు ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, జీను మణి బాబు, దేవరపల్లి మూర్తి, బొల్లం రెడ్డి రామకృష్ణ, దాపర్తి సీతారామయ్య, బద్ది సురేష్, రాయి సాయి, కంటిపూడి రామయ్య, రెడ్డి సుబ్బారావు, నందిపాటి రాంబాబు, కోడూరి రమేష్, జీవి రమణ, ఎండి కాజా, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు విస్తరణ తోపాటు అభివృద్ధి జరగాలి

**అడ్డుకుంటే ఖబడ్దార్: జె ఏ సి**

**పాడేరు డిసెంబర్ 02 సూర్యన్యూస్:** జిల్లా కేంద్రంలో రోడ్లు విస్తరణ పనులు చేపట్టి, పట్టణ అభివృద్ధి కి అందరు సహకరించాలని జె ఏ సి నాయకులు రామారావు దొర



అన్నారు. పాడేరు పట్టణంలో రోడ్ల విస్తరణ పనులను అడ్డుకుంటే ఖబడ్దార్ అని హెచ్చరించారు. పాడేరు పట్టణంలో రోడ్ల విస్తరణ పనులను ఆటంకంగా ప్రధాన రహదారికి ఇరువైపులా ప్రభుత్వస్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేసుకున్న వ్యాపార సముదాయలు, భవనాలు తొలగించాలని అల్లూరి జిల్లా కలెక్టర్ స్వయంగా రెవిన్యూ, రహదారుల భవనలు శాఖ అధికారులతో కలసి నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో గిరిజనేతర వ్యాపారాలు, కొంతమంది రాజకీయ నాయకులు అండగా పాడేరులో రోడ్ల విస్తరణ పనులు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నార అన్నారు. ఆదివాసీ ప్రాంతంలో ఎటువంటి హక్కులేని గిరిజనేతరులు రోడ్ల విస్తరణ పనులు అడ్డుకుంటే చూస్తూ సాహించేది లేదని హెచ్చరించారు, తీవ్ర ప్రతి ఘటన ఉంటుందని హెచ్చరించారు. స్వార్ధ రాజకీయ స్వప్రయోజనాలు కోసం గిరిజనేత రులకు వత్తాసు పలుకుతున్న రాజకీయ నాయకులు జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో గిరిజనులు భూములు కోల్పోతున్న బాధితులు పక్షాన అండగా వున్నారా...? అని ఘాటుగా ప్రశ్నించారు..? ఐదోవ షెడ్యూల్ ఏరియాలో ఎటు వంటి హక్కులు లేని గిరిజనేతరుల పక్షాన నిలబడి గిరిజన ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు. రోడ్ల విస్తర ణ, అభివృద్ధి పనులకు అడ్డుకుంటే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. పలు అం శాలపై తీర్మానాలు చేశారు. ఈకార్యక్రమంలో జెసిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ డాన్స్ అకాడమీ నందు నంది అవార్డు అందుకున్న
# భార్గవ నాయుడు

**యాడికి డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చందన గ్రామానికి చెందిన గుంజలపాడు నాగేంద్ర నాగలక్ష్మి దంపతుల కుమారుడు భార్గవ నాయుడు ఆదివారం






నంది అవార్డు అందుకున్నారు. హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభ వేదికలో విశ్వ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన భారతీయ నాట్య కళా వైభవంలో గుత్తి కి చెందిన ఆర్. ఆర్ డాన్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొని పుష్ప 2 సినిమా పాటకు చేసిన డాన్స్ ప్రదర్శనలో నంది అవార్డు అందుకున్నట్లు డాన్స్ మాస్టర్ రవి తెలిపారు. ఈ సందర్భంగా భార్గవ నాయుడు తల్లిదండ్రులు మాట్లడుతూ ప్రతి రోజు చందన గ్రామం నుండి గుత్తి కి వెళ్లి డ్యాన్స్ ప్రాక్టీస్ చెపించే వాళ్ళమని , మా శ్రమకి ప్రతిఫలం దక్కిందని,చిన్న గ్రామం నుంచి హైదరాబాద్ వరకు వెళ్లి తన కుటుంబానికి తన ఊరికి పేరు తెచ్చినందుకు చాల ఆనందంగా అనిపించిందని సంతోషం వ్యక్తం చేసారు. ఈ నృత్యాప్రదర్షణలో భార్గవ్ నాయుడు తో కలిసి రితిక, భార్గవ్, షర్వానంద్, కార్తీక్, , జగదీష్, రాహుల్ పాల్గొన్నారు.

## చిన్నారులకు హాట్ బాక్సులు పంపిణీ

**దుత్తలూరు డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఎద్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం మండలం న్యూ రామచంద్రాపురం




గ్రామంలో చిన్నారులకు సోమవారం హాట్ బాక్సులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ ఇస్సాకు గారి ఆలోచన మేరకు క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్న పిల్లలకు హాట్ బాక్సులు చేయడం జరిగిందని ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ అన్నారు. అనంతరం ఎడ్వర్డ్ మాట్లాడుతూ , చిన్న వయస్సు నుంచి విద్యార్థులు చక్కగా చదువుకుంటే మంచి భవిష్యత్తు, మరియు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఎమ్మెల్యే సమక్షంలో గుంతకల్లు రూరల్ ఖాజీ ఎన్నిక

**గుంతకల్లు డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** గుంతకల్లు రూరల్ కు సంబంధించిన గ్రామాలలో ముస్లిం సోదరులకు నమాజు మరియు పెళ్లిళు ,,మరణించిన వారికి ఖననం చేయడానికి ఖాజీలు తోడ్పడతరానీ ఎమ్మెల్యే గుమ్నూరు జయరాం అన్నారు. గుంతకల్లు రూరల్ ప్రాంతానికి ఖజీ లేనందున గుంతకల్లు పట్టణనీ కి చెందిన సయ్యద్ రియాజ్ భాషా ఖాద్రి (చిప్పగిరి సత్తార్ హాది భాగ్దది మరియు భంభం స్వామి పీఠాధిపతి వంశీకులు) ను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు పట్టణ ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ సమక్షంలో సోమవారం ఎన్నుకో వడం జరిగినది. ఈ సందర్భంగా గుంతకల్లు రూరల్ ఖజిగా ఎన్నికైన సయ్యద్ రియాజ్ భాష ఖాద్రీ మాట్లాడుతూ..... నన్ను గుంతకల్లు రూరల్ ఖజి గా ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు రుణపడి ఉంటాను అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి ని శాలువా ,పూలమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ప్రముఖ న్యాయవాది డాక్టర్ బి.ఎస్ కృష్ణ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ , ఉడదల ప్రభాకర్,పూలా రమణ, తలారి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## కండె రమణయ్యకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సంతాపం

**వింజమూరు డిసెంబర్ 02 సూర్య న్యూస్**

మండల పరిధిలో ని నేరేడుపల్లి గ్రామానికి చెందిన కండే రమణయ్య ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. టిడిపి నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కండే రమణయ్యకు సంతాపం వ్యక్తం చేశారు. టిడిపి పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనే కండే రమణయ్య మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. ఆయన ఏ లోకంలో ఉన్న ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలియజేశారు.

## కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం అవసరం-ప్రిన్సిపాల్

**రాయదుర్గం డిసెంబర్02 సూర్య న్యూస్ :** కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం అవ సరం ప్రతి విద్యార్థికి అవసరమని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఘురామమూర్తి పిలుపునిచ్చారు, సోమవారం రాయదుర్గం



మండలంలోని 74. ఊడేగోళం గ్రామంలో ఉన్న కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసిన కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్ విపగల ఆధ్వర్యంలో ప్రపంచ కంప్యూటర్ లీట రసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు, కళాశాల ప్రిన్సిపల్ రఘురాం మూర్తి మాట్లాడుతూ, విద్యార్థి విద్యార్థులను కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం అవలంబించుకోవాలని కోరారు, ప్రస్తుత కంప్యూటర్ గంలో విద్యార్థిని విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం పై అవగాహన పెంపొందించుకొని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు, కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం లేనిదే దేశ అభివృద్ధికి పురోగతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి సి. టి. ఓ జక్కల కిరణ్ కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడు అమీర్ హుస్సే ఎన్ ఎస్. ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డి. నారాయణ అధ్యాపకులు దేవదాస్,పాండురంగ,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ పోర్టును బియ్యం
# స్మగ్లింగ్‌కు డెన్‌గా మార్చారు

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** బియ్యం దందా కోసం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద నెట్ వర్క్ పని చేస్తోంది అరబిందో కోసం కాకినాడ సీ పోర్టులో 41.12 శాతం



వాటాను ఏ విధంగా దక్కించుకు న్నారో ప్రజలకు తెలియాలి కె.వి.రావు కుటుంబాన్ని బెదిరించి వాటా రాయించుకున్నారు. జి.ఎం. ఆర్. నుంచి కాకినాడ ఎస్.ఈ.జడ్ లాక్కున్నారు. గత ప్రభుత్వ పాలనలో కాకినాడ పోర్టులోకి ఎవర్నీ అడుగుపెట్ట నీయలేదు మానస సంస్థకు కాకినాడ పోర్టులో 7 ఎకరాలు ఎలా కేటాయించారు గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో రూ.48,537 కోట్ల విలువ చేసే బియ్యం ఎగుమతులు బియ్యం స్మగ్లింగ్ కోసం దేశ భద్రతనూ రిస్క్ లో పెట్టారు. వ్యవస్థను ప్రక్షాళన చేసి బియ్యం మాఫియాను అరికడతాము మాఫియా వెనుక ఎలాంటి శక్తులు ఉన్నా వదిలిపెట్టంకాకినాడ పోర్టుపై వస్తున్న ప్రశ్నలకు మాజీ ముఖ్యమంత్రి జగన్ సమాధానం చెప్పాలి.

## సమగ్రశిక్ష సమ్మె ఒప్పందం అమలుకు మరో పోరాటానికి
# ఉద్యోగులు సిద్ధపడండి

**ఎస్.ఎస్.ఎ జేఏసీ పిలుపు**

**హెచ్.ఆర్ పాలసి, మినిమం టైమ్ స్కెల్ పై తక్షణ కమిటీ ఏర్పాటుకు డిమాండ్**

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** జనవరిలో సమగ్రశిక్షా ఉద్యోగుల జేఏసీకి ప్రభుత్వంతో జరిగిన సమ్మె ఒప్పందం మేరకు జీవోలు, సర్కిలర్లు, హెచ్.ఆర్ పాలసి, మినిమం టైమ్ స్కెల్ పై తక్షణ కమిటీ ఏర్పాటు కోరుతూ ఏపీ సమగ్రశిక్షా కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ ఆధ్వర్యంలో కాకినాడ టీచర్స్ హెూమ్ నందు జిల్లా జేఏసీ చైర్మన్ చంటిబాబు అధ్యక్షతన ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయిన జేఏసీ రాష్ట్ర చైర్మన్ కాంతారావు, జేఏసీ అధ్యక్షులు






ఏవి. నాగేశ్వరరావు, మాట్లాడుతూప్రభుత్వంతో ఒప్పందం జరిగి 11 నెలలు గడుస్తున్నా ఒప్పందంలో అనేక అంశాలపై అధికారిక ఉత్తర్యులు విడుదల కావాల్సివుందని ఈలోపు నిత్యావసరాల ధరలు, కరెంటు బిల్లులు, ఇంటి అద్దెలు విపరీతంగా పెరిగి కుటుంబాలను పోషించుకోవడం భారంగా మారిందన్నారు. మరోవైపు డ్యూటీ సమయం లేకుండా సాయంత్రం 5 గంటల తరువాత జూమ్ మీటింగులు పెట్టి పర్సనల్ సమయాన్ని కూడా హరిస్తున్నారని అన్ని జిల్లాల కంటే ముందుండాలనే టార్గెట్లు పెట్టి మహిళా ఉద్యోగులని కూడా చూడకుండా చిరుద్యోగులను రాత్రి వరకు పనిచేయిస్తూ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగులను బానిసలకంటే దారుణంగా ట్రీట్ చేస్తూ వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల ఎస్.ఎస్.ఎ ఉద్యోగులపై భౌతిక దాడులు చేస్తున్నా భాదితులనే భాద్యులను చేస్తూ అన్యాయం చేస్తున్నారని తెలిపారు. సమ్మె ఒప్పందం మేరకు అన్ని రకాల ఆదేశాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమగ్రశిక్షా ఉద్యోగులు రెగ్యులరైజేషన్ సాధించేవారకు పోరాడటానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి నాగమణి, కోశాధికారి పి.రాజు, ఐ.ఈ.ఆర్.టి జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, నాగార్జున, పార్ట్ టైం ఉద్యోగుల నాయకురాలు మహాలక్ష్మి, గంగాధర్, ఎకౌంటెంట్ ఎ.సాయికిరణ్, శ్రీనివాస్, సి.ఆ ర్.పి రాష్ట్ర నాయకులు రామ్ జి, జిల్లా అధ్యక్షులు టి.మీరాసాహెబ్, తూర్పుగోదావరి జిల్లా నాయకులు రాంమోహన్, జిల్లా నలుమూలల నుండి సమగ్రశిక్షా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్రమంత్రి జేపీ నడ్డా జన్మదిన వేడుకలు

**గోరంట్ల డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సోమవారం భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు జగత్ ప్రకాష్ నడ్డా ( జేపీ నడ్డా ) పుట్టినరోజు వేడుకలుసత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి



సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి మేదర శ్రీనివాసులు,బోయ లక్ష్మీనారాయణ, శంకర్ రెడ్డి, కాటేపల్లి నరేష్,వడలు చంద్రారెడ్డి, జెకె జగన్,లక్ష్మీదేవి, రామాంజనమ్మ,వానవోలు బాలకృష్ణ, వెంకటాచలం, లక్ష్మీనరసి లక్ష్మారెడ్డి, కుర్రు ఆంజనేయులు, మేరెడ్డిపల్లి వెంకటేష్, ముద్దు కృష్ణ, మేదర చంద్ర గంగాధర్, మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సూర్య న్యూస్ కథనంతో ఎట్టకేలకు కదిలిన జె ఏ సి నాయకులు

## పాడేరు పట్టణంలో రోడ్ల విస్తరణ చేయాల్సిందే అంటూ ఆందోళన :అడ్డుపడితే ఖబడ్దార్: జె ఏ సి

**పాడేరు డిసెంబర్ 02సూర్య న్యూస్ :** సూర్య న్యూస్ కథనంతో ఎట్టకేలకు కదిలిన జె ఏ సి నాయకులు పాడేరు పట్టణంలో రోడ్ల విస్తరణ చేయాల్సిందే అంటూ ఆందోళనకు శ్రీకారం చుట్టారు. అడ్డుపడితే ఖబడ్దార్అంటూ జె ఏ సి నాయకులు రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రా%శీ% ల్లో రోడ్లు విస్తరణ లేక తరుచూ అంబులెన్స్, జిల్లా ఉన్నత స్థాయి అధికారులునిత్యం ట్రాఫిక్ సమస్య తో సతమతం అవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్వయానా రంగంలో దిగి రెవిన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, అధికారాలతో పాటు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ గత నెల 20 న అగమేఘలతో పాడేరు పట్టణంలో 50ం50 చొప్పున రోడ్ల విస్తరణ పనులు చేయాలని ఆదేశాల జారిచేస్తు మార్కింగా చెప్పించారు. మా వ్యాపారాలు దెబ్బతింటుందని భావిస్తూ కొంతమంది గిరిజనేతరులు , వర్తక సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే గిడ్డి. ఈశ్వరి నేతృత్వంలో అమరావతి వెళ్లి రోడ్ల విస్తరణ పనులు ఆపాలని కోరుతూ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, రాష్ట్ర హెూమ్ మంత్రి, కేంద్ర మంత్రి కి వినతి పత్రాలు అందజేసి ఆపాలని కోరారు... ఇదే



విషయాన్ని గతనెల 24 న సూర్య దినపత్రికల్లో రోడ్ల విస్తరణ పనులు ఆపేందుకు ఆగమేఘాల పై అమరావతికి వర్తక సంఘం నేతలు....?అంటూ ప్రచురితం చేసినా విషయం పాఠకులకు తెలిసిందే..... దీన్ని ఎట్టకేలకు జె ఏ సి నాయకులు ఆదివారం స్పందించి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసిపాడేరు పట్టణంలో రోడ్ విస్తరణ పనులు ప్రారంభం జరగాల్సిందే, వర్తక సంఘం నేతలు, గిరిజ నేతలు


సూర్య
ఆదివారం 24 నవంబర్, 2024
రోడ్ విస్తరణ పనులు ఆపేందుకు
ఆగమేగలపై అమరావతి కి వర్తక సంఘం నేతలు...?...అభివృద్ధికి నోచనివ్వకుండ అడ్డుకొనే ప్రయత్నం..!...ఆదివాసుల అవస్థలు తీర్చడమ్మా..?
గిరిజనేతర్ల వ్యాపారాలు ముఖ్యమా..?.. గిరిజన కూటమి నేతలు తెల్చు కోవాలి...?
సూర్య
www.suryavelugu.in
24 Nov 2024 - Page 4

అడ్డుకుంటే ఖబడ్దార్ అంటూ, అభివృదే కావాలని పిలుపు ఇచ్చారు. దీంతో పలు అంశాలపై తీర్మానాలు చేశారు. దీంతో పట్టణంలో వ్యాపారస్తుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది.... ఏది ఏమైనా ఆలస్యంగా అయినా సూర్య కథనానికి స్పంచినారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## రైతు ధాన్యమును అమ్ముకొనుటకు షెడ్యూలింగ్

# విడుదల చేసిన ప్రభుత్వం

**పెడన డిసెంబర్0 2 సూర్య న్యూస్:** రైతులు తమ తమ ఇళ్ల వద్ద నుంచి, పొలాల వద్ద నుంచి ధాన్యములు అమ్ముకోవడానికి ప్రభుత్వం షెడ్యూలింగ్ విడుదల చేసిందని గూడూరు మండల వ్యవసాయ అధికారి ఆంజనేయ ప్రసాద్ తెలిపారు. రైతులు ఇళ్ల వద్ద నుండి పొలాల దగ్గరనే ఉండి ప్రాసెస్ ఎలా చేయాలన్నది వీడియో ద్వారా వాట్సాప్ లో పెట్టి ఆయా మండలాల్లోనే విఏఏలకు సూచించారు. విఏఏలు అర్థం చేసుకొనిఅందరి రైతులకు, ముఖ్యంగా ఇంకా షెడ్యూల్ ని చేయని రైతులకు అవగాహన కల్పించాలని ఆయన తెలియజేశారు. షెడ్యూల్ ఈ విధంగా చేయాలి ముందుగా ప్రభుత్వం తెలిపిన వాట్సాప్ నెంబర్ కు హాయ్ అని టైప్ చెయ్యాలి. షెడ్యూల్, రీ షెడ్యూల్ అని వస్తుంది షెడ్యూల్ పైన క్లిక్ చేయాలి. ఆధార్ నెంబరు అడుగుతుంది ఆధార్ నెంబరు టైప్ చేయాలి అనంతరం అమ్మదలచిన కొనుగోలు కేంద్రం పేరు నమోదు చేయాలి. ఆ వెంటనే ధాన్యం ఆమ్మదలచిన తారీకు సమయం అడుగుతుంది అవి టైప్ చేసి తారీకు సమయం ఎంచుకోవాలి. స్లాట్ ఎంచుకున్న తర్వాత మరలా సమయం అడుగుతుంది సమయాన్ని మరల ఎంచుకోవాలి. ఎంచుకున్న తర్వాత ధాన్యం రకం అడుగుతుంది రకం ఎంచుకోవాలి. వెంటనే ధాన్యం యొక్క పరిమాణం అడుగుతుంది అంటే బ్యాగ్స్ లలో ఎన్ని సంచలలో ఉన్నది అడుగుతుంది. ఎందుకు సంచులు అన్నది కిలోలలో తెలపాలి. షెడ్యూల్ పూర్తవుగానే మెసేజ్ వస్తుంది. ఈ విధంగా ప్రతి రైతు ధాన్యాన్ని అమ్ముకోవచ్చునని ఏమో తెలిపారు. ఈ వీడియోని ప్రతి పిఏఏ ప్రతి గ్రామంలోని షెడ్యూలింగ్ చేసుకొని రైతులకు తెలియజేసి ధాన్యాన్ని అమ్ముకునే విధంగా చేయాలని ఆయన తెలిపారు .ఇకపై నేరుగా రైతులు ప్రభుత్వం అందించిన పౌరసరఫరాల శాఖ ద్వారా వాట్సాప్ సేవలను వినియోగించుకుని లబ్ధి పొందాలని తెలియజేశారు.

## పంటల బీమా పథకంపై రైతులకు

# అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు డిసెంబర్ 02 సూర్య న్యూస్** పంటల బీమా పథకంపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు



సోమవారం సునయన ఆడిటోరియంలో పంటల భీమా పథకం 2024-2025 పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన (PMFBY) కింద శనగలు, జొన్న,వేరుశనగ, ఉల్లి పంటలకు డిసెంబర్ 15 వ తేదీ లోపు, వరి పంటకు డిసెంబర్ 31 వ తేదీ లోపు, ప్రీమియం చెల్లించాలన్నారు.రైతులు ఎకరానికి శనగ - రూ 420 లు, జొన్న- రూ 297 లు, వేరుశనగ- రూ 480 లు, ఉల్లిగడ్డ- రూ. 1350లు, వరి పంటకు ఎకరాకు రూ. 630లు బీమా ప్రీమియం చెల్లించాలని కలెక్టర్ తెలిపారు.రుణము తీసుకోని రైతులు ఆధార్ కార్డు, పొలానికి సంబంధించిన పత్రాలు, ఫోన్ నెంబరు, బ్యాంక్ పాసుబుక్ మొదటి పేజీ లు సమర్పించి పంటల బీమా చేసుకోవాలన్నారు. బ్యాంకుల నుండి రుణం తీసుకున్న రైతులకు తీసుకున్న రుణం లోనే ప్రీమియం మినహాయించుకుని రుణం ఇవ్వడం జరుగుతుందని, ఆ రైతులు బీమా చెల్లించవలసిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు.బీమా ప్రీమియం, తేదీ వివరాలను రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మరిన్ని వివరాల కోసం టోల్ ఫ్రీ నెం.1800-209-3536 , టాటా ఏ ఐ జి ఇన్సూరెన్స్ క్లస్టర్ మేనేజర్ 9059634144 నెంబర్ ను సంప్రదించవచ్చు అని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, టాటా ఏ ఐ జి ఇన్సూరెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తొలగించిన ఐకెపి యానిమేటర్స్‌ను...

# విధుల్లోకి తీసుకోవాలి : సిఐటియు


**గోరంట్ల డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 15 సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంతంలో



పనిచేస్తున్న ఐకెపి యానిమేటర్స్ ను రాష్ట్రవ్యాప్తంగా తొలగించడం జరిగింది ఇది చాలా అన్యాయం అని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఐకెపి భవనం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆనిమేటర్ల సమస్యపై హైకోర్టు లో పిటిషన్ వేయడం జరిగింది గౌరవ హైకోర్టు పిడి గారికి ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది గతంలో ఎవరైతే ఐకెపి యానిమేటర్స్ గా పని చేస్తున్నారు వారికి పనులకు ఆటంకం కలిగించకూడదని ఆర్డర్ ఇవ్వడం జరిగింది ఈ ఆర్డర్ ను గోరంట్ల మండల ఏపీఎం యానివేటర్స్ మెమోరాండం ఇవ్వడానికి వెళ్ళగా అక్కడ ఏపీఎం గారు పుట్టపర్తి లో ట్రైనింగ్ లో ఉన్నాను తెలపడంతో ఆఫీస్ ఎదుట మోకాళ్ళ మీద కూర్చుని నిరసన తెలియజేశారు.మండల ఏపీఎం ని ఫోన్లో సంప్రదించగా రేపు వచ్చి తీసుకుంటానని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సాంబశివ, భవణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశు ,ఐకెపి యానిమేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన ప్రభుత్వ విప్

**రాయదుర్గం డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహాయ నిధి కిందకనేకల్లు మండలం, ఎన్.



హనుమాపురం గ్రామానికి చెందిన సన్నప్పరెడ్డి దేవదాసు కు ముఖ్యమంత్రి సహాయ నిధిని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ కాల్వ శ్రీనివాసులు అందించారు, సోమవారం రాయదుర్గం పట్టణంలోని ఉదయం ఆయన నివాసంలో లబ్దిదారుడికి రూ.19,200/- రూపాయల చెక్కును కాలవ శ్రీనివాసులు అందించారు.

# మీకోసం చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్న ప్రజలు

## అర్జీల పరిష్కరించడంలో తీవ్ర జాప్యం

**కృష్ణా బ్యూరో /మచిలీపట్నం డిసెంబర్02 సూర్య న్యూస్:** ప్రజలు గత కొంత కాలం నుండి ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి ప్రతి సోమవారం మీకోసం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహిస్తున్నారు.కానీ ప్రజలు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి మీకోసం లో సమస్యలతో కూడిన అర్జీలను మీ కోసం లో జిల్లా అధికారులకు అందించినప్పటికీ ఆయా సమస్యల పరిష్కరించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామస్థాయిలో సమస్యలను మండల స్థాయి అధికారులకు తెలిపిన అక్కడ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో జిల్లా అధికారుల దృష్టి తీసుకు వస్తున్న ఆయా అర్జీలను తిరిగి మండల స్థాయి అధికారులకు పంపించడం జరుగుతుంది.కానీ మండల స్థాయి అధికారులు విచారణ పేరుతో జాప్యం చేయడమే కాకుండా సమస్య పరిష్కారం కాకుండానే ఇరువురుతో మాట్లాడి పరిష్కారం అయినట్లు రిపోర్ట్ ఇవ్వడం జరుగుతుంది.మరల అదే సమస్య మరల కొంతకాలం తర్వాత సమస్యగా మారడం ఆయా సమస్యను మరల మీకోసం లో అర్జీ రూపంలో అందించడం జరుగుతుంది. వికలాంగులు వృద్ధులు యువత నిరుద్యోగులు గ్రామీణ ప్రాంతాల్లోనే నిరుపేద కుటుంబాలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతి మీకోసం కార్యక్రమంలో అర్జీల రూపంలో అందించడం జరుగుతుంది.కానీ ఆయా సమస్యలు పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతూ ఉండడంతో





ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం జరుగుతుంది. మీకోసం లో అర్జీలను అందించడానికి వచ్చిన పేదలు అక్కడే ప్రదక్షిణాలు చేయవలసిన రావడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలుపుతున్నారు.సుదూర ప్రాంతాల నుండి ఉదయాన్నే మచిలీపట్నం జిల్లా కలెక్టరేట్ కు మీ కోసం లో పాల్గొనేందుకు వచ్చిన అక్కడ కనీస సదుపాయాలు కూడా లేకపోవడంతో వృద్ధులు వికలాంగులు ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మంచినీటి కొరకు వెతుకులాడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక సమస్య పరిష్కారం కొరకు పదేపదే మీకోసం కు రావలసిన పరిస్థితి ఏర్పడుతుందని మరి కొంతమంది నెలల తరబడి మీకోసం కు రావలసిన పరిస్థితి ఏర్పడుతుందని తెలుపుతున్నారు.మండల స్థాయి అధికారులు మీకోసం లో వచ్చిన అర్జీలపై చర్య తీసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తే పదేపదే మీకోసం కు రావలసిన పరిస్థితి ఏర్పడదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల నుండి వచ్చిన సమస్యల పరిష్కారంలో రాజకీయ నీడ పడకుండా ఉంటే అన్ని సమస్యలు సకాలంలో పరిష్కారం అవుతాయని పలువురు పేర్కొంటున్నారు.

## ముగిసిన కార్తీకమాస...

# శివచతుస్సప్తాహ భజనలు

**శ్రీశైలం(దేవస్థానం) డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** లోకకల్యాణం కోసం దేవస్థానం కార్తికమాసమంతా నిర్వహించిన శివచతుస్సప్తాహ భజనలు మార్గశిర శుద్ధ పాడ్యమి



అయిన సోమవారం రోజుతో ముగిసాయి.కార్తిక శుద్ధపాడ్యమి (02.11. 2024) రోజున ప్రారంభిం చబడిన ఈ భజన కార్య క్రమంలో కార్తికమాసమంత కూడా నిరంతరంగా రేయింబవళ్ళు అఖండ శివపంచాక్షరి నామభజనను చేయడం జరిగింది. కాగా ఈ




భజనలలో కర్నూలు జిల్లాకు చెందిన రెండు భజన బృందాలకు మరియు కర్ణాటకకు చెందిన నాలుగు భజన బృందాలకు అవకాశం కల్పించ బడింది. శ్రీ గురునిమిషాంబదేవి భజన మండలి, కర్నూలు ( 02.11.2024 నుండి 07.11.2024), శ్రీ చెన్నకేశవ నాటక కళాభజన మండలి, కర్నూలు (07.11.2024 నుండి 12.11,2024), శ్రీశైలమల్లికార్జున భజన సంఘం, బళ్ళారి, కర్ణాటక రాష్ట్రం (12.11.2024 నుండి 17.11.2024) శ్రీ మౌళీ బసవేశ్వర భజన సంఘ్, గోపనదేవరహళ్ళి, రాయచూర్ జిల్లా (17,11.2024 నుండి 22.11.2024), శ్రీ మల్లికార్జున భజన మండలి, సుమ్మేశ్వారాహాల్, రాయచూర్ జిల్లా, కర్ణాటక (22.11.2024 నుండి 27.11.2024) శ్రీ ప్రభులింగ సేవా సంఘ్, గోపానదేవరహళ్ళి, రాయచూర్ (27.11.2024 ??? 02.12.2024), భజనలను ఏర్పాటు చేయడం జరిగింది. కాగా ఈ నాటి ముగింపు కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎస్.ఎస్. చంద్రశేఖర ఆజాద్, అర్చకస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లువెత్తుతున్నవినతి పత్రాలు...

# పరిష్కరిస్తాము

## జిసిసి చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్

**పాడేరు డిసెంబర్ 02సూర్య న్యూస్:** జిల్లాకేంద్రంలో ఉన్న గల కిడారి క్యాంప్ కార్యాలయంలో వివిధ సమస్యలపై ప్రజలు పరిష్కరించాలని కోరుతూ జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు వినతి పత్రాలు



అందజేశారు. హుకుంపేట మండలం బాకూరు నుండి ఉప్పారోడ్డు ,అలాగే బొర్ర మామిడి కల్వర్టు సపోర్టింగ్ వాల్, ఓల్డా పంచాయితీ పోసలగరువులో కొత్త బోర్వెల్ ఏర్పాటు చేయలని , అలాగే పాడేరు మెడికల్ కాలేజ్ నందు ఉపాధి అవకాశాలు గిరిజనులచే భర్తీ చేయాలని, జీవో నెంబర్ 03 గిరిజన ప్రాంతంలో అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. అనంతరం కిడారి శ్రావణ్ కుమార్ వినతి పత్రాలు అందజేసిన వారితో మాట్లాడుతూ తాము ఇచ్చిన దరఖాస్తులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా, వాటితో పాటు గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని, దశల వారీగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి బాకూరు సర్పంచ్ బాకూరు. వెంకటరమణ రాజు, దారేల సర్పంచ్ పాంగి. పాండురంగస్వామి, మాజీ జడ్పీటీసీ సాగర. సుబ్బారావు, అండీభ సర్పంచ్ తామర్ల. సత్యనారాయణ, నరంజి. ప్రసాద్, లైకోన్, రాంబాబు,త్రినాద్, సూర్యకాంతం, మహేశ్వరీ, పాడి బాలన్న, కామేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న

# మండలనేని చరణ్ తేజ

**చిలకలూరిపేట డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** పట్టణంలోని 26వ వార్డుకు చెందిన 25 మంది అయ్యప్ప స్వామి భక్తులు సోమవారం ఇరుముడి కార్యక్రమంలో తమ అభిమాన నాయకుడు నియోజకవర్గ జనసేన నాయకులు మండలనేని చరణ్ తేజ




హాజరయ్యేందుకు ఏర్పాటు చేసుకొని సమాచారం ఇవ్వగా తేజ హాజరయ్యారు. అభిమానులు ఇరుముడితో శబరిమలై బయలుదేరి వెళ్లే కార్యక్రమంలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో తేజపాల్గొనడంతో అయ్యప్ప స్వాములు తమ ఆనందం వ్యక్తం చేశారు.

# భక్తులతో కిక్కిరిసిన పృథ్వీశ్వర స్వామి క్షేత్రం

## వేలాది భక్తులకు కార్తీక వన సమారాధన

**కృష్ణా బ్యూరో /చల్లపల్లి డిసెంబర్ 02 సూర్య న్యూస్** నరకాసుర సంహార క్షేత్రంగా ద్వాపర యుగంతో విడదీయలేని ప్రత్యేక అనుబంధం కలిగి ఉన్న నడకుదురు పృథ్వీశ్వర స్వామి క్షేత్రం భక్తులతో కిక్కిరిసింది. ప్రతి నెల మాస శివరాత్రికి వేలాది భక్తులు దర్శించుకునే ఈ క్షేత్రానికి కార్తీక మాస ప్రాశస్త్యం నేపథ్యంలో శుక్రవారం రెట్టింపు సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి, మొవ్వ, అవనిగడ్డ పరిసర మండలాల నుంచి దాదాపు మూడు వేల మంది భక్తులు తరలివచ్చి స్వామి సేవలో తరించారు. పశ్చిమాభిముఖంగా కొలువై శ్వేతవర్ణ శివలింగ రూపంలో పరమేశ్వరుడు దర్శనమిచ్చే ఈ క్షేత్రంలో పృథ్వీశ్వర స్వామి వారిని, బాలా త్రిపుర సుందరి అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానంలో ఉదయం నుంచి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సాయంత్రం దేవస్థానం ఎదుట ఉన్న నందీశ్వరుని పెద్ద విగ్రహానికి అభిషేకం చేశారు. దేవస్థానం ప్రాంగణంలో కార్తీక మాసం పురస్కరించుకొని లక్ష దీపార్చన ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ధూపదీప నివేదిక, నీరాజన మంత్రపుష్పములు నిర్వహించారు. దేవస్థాన వంశ పారంపర్య అర్చకులు కంఠంరాజు సుబ్బారావు, కంఠంరాజు భాస్కరరావు, కంఠంరాజు గోపాల్ తమ దంపత్ సమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు కంఠంరాజు గణేష్, చంద్రశేఖర్,





ఉమాశంకర్ అభిషేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కంఠంరాజు సాయిబాబు శర్మ (గణపతి దీక్షితులు) నేతృత్వంలో అభిషేక పూజా కార్యక్రమం జరిగింది.

**వన సమారాధన:-** భక్తులు దైవ దర్శనం అనంతరం దేవతావనంలో అతి పవిత్రమైన, అరుదైన పాటలీ వృక్షాలు దర్శించుకుని దేవతావనంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయం సమీపంలో ఉన్న కార్తీక వనంలో ఉసిరి చెట్లకు భక్తులు పసుపు కుంకుమ సమర్పించి పూజలు చేశారు. చెట్ల కింద వేడి నైవేద్యాలు సిద్ధం చేసి స్వామివారికి సమర్పించారు. ఆలయ వేద పండితులు స్వామివారికి, అమ్మవారికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రోత్సాహంతో దేవస్థాన గాలిగోపురం, ప్రాకార నిర్మాణ కర్త, పారిశ్రామికవేత్త మండవ రవీంద్ర, ప్రముఖులు యార్లగడ్డ గోపాల్, మేకా దశరథరామయ్య, మరికొందరు దాతల సహకారంతో ఆలయ ప్రాంగణంలో వేలాది భక్తులకు అన్నసమారాధన చేశారు. దేవాదాయ శాఖ ఈఓ యార్లగడ్డ శ్రీనివాసు, మల్లుపెద్ది త్రివిక్రమరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

### ఘనంగా ప్రారంభమైన...
# క్రిస్మస్ ఆరాధనలు

**దేవరపల్లి నవంబర్ 30 సూర్య న్యూస్** : సర్వమానవాళి రక్షణార్థం యేసుక్రీస్తు జన్మించారని ఆయన చూపిన సత్య మార్గం ఆచరిస్తే మానవులకు నిత్య జీవ ప్రాప్తి కలుగుతుందని షాలోమ్ టెంపుల్స్ డైరెక్టర్ బ్రదర్ కొడవటి గాబ్రియేల్ బాబు అన్నారు. ఆదివారం నాడు క్రిస్మస్ నెల మొదటి వారం కావడంతో క్రైస్తవులు మందిరాలలో పెద్ద ఎత్తున పాల్గొని ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రదర్ గాబ్రియేల్ బాబు విశ్వాసులకు క్రిస్మస్ సందేశం అందించారు. బైబిల్ ను అనుసరించి ఖగోళశాస్త్రం వ్రాయబడింది అని ఆయన తెలిపారు. సర్వ మానవాళి పాప పరిహారార్థం యేసుక్రీస్తు పుణ్య రక్తం సిలువలో కార్చారని ఆయన తెలిపారు. దేవుడు మాట విని ఆయన మార్గాన్ని ఆచరిస్తే ప్రపంచానికి శాంతి కలుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రెవ కొడవటి సద్గుణరావు క్రిస్మస్ కేక్ కోసి, ఆరాధన చేశారు. అనంతరం సంఘ సభ్యుడు కత్తుల సతీష్ ఆధ్వర్యంలో ప్రేమ విందు ఏర్పాటు చేశారు.





### జి సి సి చైర్మన్ కు మర్యాదపూర్వకంగా కలిసిన
## ఆదివాసి విలేకరుల పరిరక్షణ సేవా సంఘం నాయకులు

**పాడేరు డిసెంబర్ 02 సూర్య న్యూస్:** జిల్లాకేంద్రంలో ఉన్న జి సి సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కార్యాలయంలోసోమవారం ఆదివాసి విలేకరుల పరిరక్షణ సేవా సంఘం అధ్యక్షులు తాంగుల మహేష్, కార్యదర్శి కొర్ర,కృష్ణల ఆధ్వర్యంలో సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి దుప్పసాలువతో సన్మానించారు, పాత్రికేయుల నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం పలు సమస్యలపై కొద్దిసేపు చర్చించారు, సానుకూలంగా స్పందించిన ఆయన పాత్రికేయుల ఇళ్ల స్థలాలు పిల్లల ఫీజు రాయితీ, అక్రిడేషన్ బస్సు పాస్ తదితర సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కు నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివాసి విలేకరుల పరిరక్షణ సేవా సంఘం ఏర్పాటు అభినందనీయమని, గిరిజన విలేకరుల సంఘం కార్యాలయాన్ని ఆయన మొదటిసారిగా సందర్శించారు. పాత్రికేయలతో కొద్దిసేపు సమావేశమై పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పాత్రికేయుల సేవలు ఎంతో విలువైనదని, పాత్రికేయుల రంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు, నిత్యం కల్మషం లేకుం డా ప్రజలకు ప్రభుత్వాలకు వారధిక విధులు నిర్వహిస్తూ సేవలందిస్తున్న పాత్రికేయుల పాత్ర అందరికీ ఎంతో అవసరమన్నారు. పాత్రికేయుల సంక్షేమం కోసం నా వంతుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి హక్కులు చట్టాలు పరిరక్షణ కృషి చేస్తానన్నారు. పాత్రికేయుల హక్కులపై రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధిగా ఉందని వారి సంక్షేమమే ధ్యాయంగా నేను కృషి చేస్తానన్నారు ఎటువంటి సమస్యలు ఉన్న అన్ని మండలాల పాత్రికేయుల సమస్యలు నా దృష్టికి తీసుకురావచ్చుని , నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.





### పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు
# సన్నద్ధం కావాలి

**- జిల్లా గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి స్నేహలత**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 02 సూర్య న్యూస్:** జిల్లాలో వివిధ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న పదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం కావాలని జిల్లా గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ జిల్లా అధికారి స్నేహలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం కర్నూలు జిల్లా ఆలూరు పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనఖీ గావించారు. ఈ తనిఖీల్లో భాగంగా విద్యార్థుల భోజనం మెనూను, మరియు రికార్డులను పరిశీలించి, విద్యార్థుల మానసిక పెరుగుదల కోసం ఉపాధ్యాయులు వారికి ఏ విధంగా మార్గదర్శకాలను ఇస్తున్నారో వాటిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల పబ్లిక్ పరీక్షల కోసం విద్యాశాఖ వందరోజుల ప్రణాళికలను చేపట్టిందని ఈ వంద రోజులలో విద్యార్థులు కష్టపడి మంచిగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. అలాగే వివిధ సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థినిలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా సబ్జెక్టులలో మంచి మార్కులు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఎస్ఓ సుహాసినికు మరియు ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే ప్రభుత్వం అందించే మధ్యాహ్నం భోజన పథకాన్ని నాణ్యతగా విద్యార్థులకు అందించి హాస్టల్లో పరిశుభ్రతను పాటిస్తూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా వారికి ఆరోగ్య సూత్రాలను తెలియపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

**ప్రొద్దుటూరు డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** స్థానిక దొరసానిపల్లె నందు శ్రీ వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమం నందు నివాసం ఉంటున్న కొర్రపాడు బాలమ్మ (88) అనే వృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా అంత్యక్రియలు బందువులు రాకపోవడంతో అంత్యక్రియలు చేయడానికి ఆశ్రమం నిర్వాహ కుడు సుబ్బారాయుడు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా,జమ్మలమడుగు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమద్ హుస్సేన్ , వైస్ ప్రెసిడెంట్ బాలు,గౌస్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.



# పేదలకు సాగు భూమి కోసం పోరాటం కొనసాగిస్తాం

**: సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర**

**పులివెందుల డిసెంబర్ 02 సూర్య న్యూస్** పులివెందుల ఆర్డీవో కార్యాలయం వద్ద సోమవారం ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య, దళితకుల పోరాట సమితి, దళిత డప్పు కళాకారుల సంఘం, ఆధ్వర్యంలో పులివెందుల రెవెన్యూ డివిజన్ పరిధిలోని 8 మండలాల్లోని సాగుభూమికి అర్హులైన సుమారు 500 మంది అర్జీ దారులతో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరచి అర్హులైన పేదలకు రెండు ఎకరాల సాగుభూమి కేటాయించడానికి నిరాకరిస్తూ ఏ పార్టీ అధికారంలో ఉన్న అధికారులు అధికార పార్టీ నేతల మాటున డీకేటి మాఫియాకు విలువైన ప్రభుత్వ, వంక, వాగు, రస్తా, చెరువు, అసైన్డ్, దేవాదాయ, ఇనాం, వక్ఫ్, భూములను కట్టబెట్టి కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న నేపథ్యంలో అర్హులైన ఎస్టీ, ఎస్సి, బిసి, మైనారిటీ, పేదలందరికీ రెండు ఎకరాల సాగు భూమి మంజూరు చేయాలని పులివెందుల ప్రాంతంలో గతంలో పోరాడి సాధించుకున్న ల్యాండ్ సీలింగ్ యాక్ట్ అడుగడుగునా ఉల్లంగించబడుతోంది గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన రీ సర్వే 22 ఏ చట్ట సవరణ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలయితే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వ్యవసాయ కూలీల చేతుల ఉన్న భూములు కోల్పోయి ఒక్క ఎకరా భూమి కూడా పేదల చేతిలో మిగలదని బడుగు బలహీనవర్గాల పైన రాజకీయ ఆర్థిక సామాజిక వివక్ష చూపిస్తున్న పాలక ప్రభుత్వాలకు బుద్ధి రావాలంటే పోరాటమే శరణ్యమని పిలుపునిచ్చారు. కడప జిల్లాలో ఉన్నటువంటి నాలుగు రెవిన్యూ డివిజన్ల పరిధిలో దశలవారి ఉద్యమంగా ఆయా డివిజన్ల లో ఉన్న అర్హులైన పేదల జాబితాను సిద్ధం చేయడానికి పార్టీల అధికారానికి బానిసలై మొద్దు నిద్రలో ఉన్న అధికారులను తట్టిలేపడానికి ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఇప్పటికైనా అధికారులు మేల్కొని ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో అర్హులైన పేదల జాబితా సిద్ధం చేయాలని సిద్ధం చేసిన జాబితాలను అసైన్డ్ కమిటీకి సిఫార్సు చేయాలని డిమాండ్ చేశారు. అలా లేని పక్షంలో ఈ జిల్లాలోని అర్హులైన పేదలను సంఘటితం చేసి పెద్ద ఎత్తున కడప కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం పులివెందుల ఇన్చార్జి ఆర్డీవో అనురాధ కు అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బుక్కే శంకర్ నాయక్, జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కె మునయ్య, దళిత డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేసీ బాదుల్లా, పి చంద్రశేఖర్, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు. సహాయ కార్యదర్శి కొత్త కాల్వ బ్రహ్మం, భాష,ఇమ్మానుయేలు, విద్యార్థి సంఘ నాయకులు చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



### మచిలీపట్నంలో ఆహార భద్రతా...
# అధికారుల తనిఖీలు

**నిభందనలు పాటించని కారణంగా కేసు నమోదు చేసిన అధికారులు**


**మచిలీపట్నం, డిసెంబర్ 02 సూర్య న్యూస్** : అధికారులకు అందిన సమాచారం మేరకు మచిలీపట్నంలో నూతనంగా ఏర్పాటుచేసిన మిస్టర్.నట్స్ షాపుపై ఈరోజు ఆహార భద్రతా అధికారులు తనిఖీలు నిర్వహించారు. మిస్టర్.నట్స్ బ్రాండ్ పేరుతో డ్రై ఫ్రూట్స్ ప్యాకింగ్ చేయడానికి ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (fssai) వారిచే జారిచేయబడిన లైసెన్సు లేకుండా సొంత ప్యాకింగ్ చేసి అమ్మకాలు జరపడం, లైసెన్సు ద్వారా ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లింపులు చేయకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం వంటి వాటిని పరిగణలోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. గరువు తేదీ ముగియకుండానే జీడిపప్పు పురుగులు పట్టిపోవడం, కర్జుర పండ్లు వాసన రావడం వంటిని పరిశీలించి పరిక్షల నిమిత్తం నమూనాలు సేకరించారు. వీటిని ల్యాబ్ పరిక్షలకు పంపుతున్నామని రిపోర్టుల ఆదారంగా తదుపరి చర్యలు ఉంటాయని అధికారులు తెలియజేశారు. మచిలీపట్నంలో గత 20 రోజుల వ్యవధిలో ఆహార భద్రతా అధికారులు నిర్వహించిన రెండవ దాడి ఇది. ఆహార భద్రతా తనిఖిల విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగేది లేదని నిరంతరం ఈ ప్రక్రియ కొనసాగుతుందని, ప్రజలకు కల్తీ లేని ఆహారం అందేలా చూడడమే లక్ష్యమని అధికారులు తెలియజేశారు.




## కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటా..

**మెట్టు విశ్వనాథ్ రెడ్డి**

**రాయదుర్గం డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉండి తమ సమస్యలు పరిష్కరించే దిశలో అహర్నిశలు పనిచేస్తానని వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి పిలుపునిచ్చారు గుమ్మగట్ట మండలం గలగల గ్రామం వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని కార్యకర్తలు ఎప్పుడైనా నాకు ఫోన్ చేయవచ్చుని అందుబాటులో ఉంటానని మెట్టు విశ్వనాథ రెడ్డి తెలిపారు, త్వరలోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి ,పర్యటన నియోజకవర్గాలలో ఉంటుందని కార్యకర్తలకు సూచించారు, ఈ సమావేశంలో పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



### డి.బిఎస్. ఇంజనీరింగ్ కళాశాల లో ఘనంగా ముగిసిన
# 2వ రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు

**కావలి డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** డి.బిఎస్. ఇంజనీరింగ్ కళాశాల లో ఘనంగా ముగిసిన 2వ రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు.. నిర్వహణకు సహకరిస్తున్న డి.బిఎస్. ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ సుధీర్ నాయుడు మాట్లాడుతూ కావలి మద్దూరుపాడు లో ఉన్న డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్లో 2వ రాష్ట్ర స్థాయి మినీ సబ్ జూనియర్ (అండర్ 12) బాల బాలికల చాంపియన్ షిప్ ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ సుధీర్ నాయుడు మాట్లాడుతూ పోటీల నిర్వహణకు తమ కళాశాల యాజమాన్యం సహకరిస్తుందన్నారు. సీనియర్ రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు వేదిక ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. అనంతరం విజేతలకు కప్పులు పతకాలు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. బాలుర విభాగంలో కర్నూలు, సత్యసాయి మరియు నెల్లూరు జిల్లా జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు గెలిపొందారు . అలాగే బాలికల విభాగంలో కర్నూలు, సత్యసాయి ,కృష్ణాజిల్లా జట్లు మొదటి, రెండవ మరియు మూడవ స్థానాల్లో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ, డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, ఫిజికల్ డైరెక్టర్ మురళి , భోజన దాత జి. శ్రీను చక్కటి ఏర్పాట్లు చేయటం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన రగ్బీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.





## మఠం శివాలయంలో ప్రత్యేక పూజలు

**జగ్గయ్యపేట డిసెంబర్02 సూర్యన్యూస్ :** గౌరీ పాడ్యమి సందర్భంగా పాలేటి ఒడ్డున వేంచేసి ఉన్న అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో లక్ష బిల్వర్చన,చండీ హెూమం ,1008 కిలోల కుంకుమార్చన, అభిషేక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)పాల్గొన్నారు..ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు,పెద్ద సంఖ్యలో భక్తులు,పెద్దలు రంగాపురం నరసింహారావు, సంక వెంకట్రావు, సంక భాస్కరరావు,నీలిశెట్టి వాసు, ఎన్నాకుల శ్రీధర్, డోగుపర్తి రాము, మీసాల బబ్లు, కావేటి కృష్ణ, సిమ్మసర్తి మల్లి, నోముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు...
# అమలు చేయడంలో పూర్తిగా విఫలం

**విద్యుత్ చార్జీలు పెంచడం దారుణం...ఎం ఎల్ సి డాక్టర్ కుంభ. రవిబాబు**

**పాడేరు డిసెంబర్ 02 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి 6 నెలలు అకావస్తున్న సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని, రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచడం ఎంత దారుణమని ఎం ఎల్ సి డాక్టర్ కుంభ రవి బాబు కూటమి ప్రభుత్వం పై తీవ్రంగా మండిపడ్డారు. పాడేరులో స్థానిక ఎమ్మెల్యే మత్యారాస విశ్వేశ్వరరాజు అధ్యక్షతన తన క్యాంపు కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఎం ఎల్ సి డాక్టర్ కుంభ రవి బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి జిల్లా కేంద్రాల్లో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని దీన్ని ఎండగడుతూ .. అధికారంలో రాక మునుపు చంద్రబాబు నాయుడు ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని మోసపూరిత హామీ ఇచ్చారని, అధికారంలో వచ్చాక దాన్ని విస్మరిస్తూ రాష్ట్ర ప్రజలకు మోసం చేశారనీ, ఇందుకు ఉదాహరణ ఈనెల నుండి సామాన్య జనలకు నడ్డి విరిచే విధంగా విద్యుత్ చార్జీలు పెంచడమే నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడు కూడా సామాన్య జనలకు ఇటువంటి దుచర్యాలకు పాల్పడలేదని అన్నారు. చంద్రబాబు నాయుడు కి చేతనైతే హామీలు అమలు చేసి నిరూపించుకోవాలని ఎద్దేవా చేశారు. చేతకాకపోతే దిగిపోవాలని అంతేగానీ రాష్ట్ర ప్రజలకు మోసం చేయవద్దని హితవు పలికారు. అమలుకని హామీలు ఇచ్చి, మోసపూరిత మైన బడ్జెట్ తో ప్రజలను మాయచేసి భయబ్రాంతులకు గురుచేసే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేస్తుంది. ఎన్నిక సందర్భంలో చంద్రబాబు నాయుడు చాలా హామీలు ఇచ్చారు. అందులో ప్రధానమైనది సూపర్ సిక్స్ పథకాలు..ఎక్కడ అమలుకు నోచుకోలేదని అన్నారు. పాడేరు ఎమ్మెల్యే మత్యరాస. విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ మోసపూరిత హామీ ఇచ్చే ఏకైక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది కేవలం చంద్రబాబు నాయుడు కె దక్కుతుందని అన్నారు. సూపర్ సిక్స్ లో కేవలం పింఛన్లు పంపిణీ మాత్రమే చేస్తున్నారని మిగతా వన్ని గాలికి వదిలేశారని, రాష్ట్ర ప్రజలుగుర్తుంచుకోవా లని , రాష్ట్ర ప్రజలకు మోసం చేసేది ఎవరనేది ఇప్పటికైనా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అధికారంలో రాగానే డి ఎస్ సి ప్రకటిస్తామని, బాబు వేస్తే జాబ్ వస్తుందని ఎన్నికల్లో వీరా దంపుడు ప్రచారం చేశారే.. మరి డి ఎస్ సి ఏమైంది...? నిరుద్యోగులకు జాబ్ ఏమైందని, ఎన్ని ఉద్యోగులు ఇచ్చారో బహిర్గత పరుచు కోవాలని డిమాండ్ చేశారు. యువత మొదలు కొని, రాష్ట్ర ప్రజల వరకు బాబు మోసం చేస్తూనే ఉన్నారని అన్నారు. విలేకర్ల సమావేశంలో ఉమ్మడి జిల్లాలా ఛైర్పర్సన్ జల్లిపల్లీ సుభద్ర, అరకు ఎమ్మెల్యే రేగం. మత్యలింగం, మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్లి. భాగ్యలక్ష్మి, తో పాడేరు 11 మండలాల వై యస్ ఆర్ కాంగ్రెస్పార్టీ అధికార సర్పంచులు ఎం పి టి సి లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన

# జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 02.సూర్య న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ



కార్యక్రమమునకు 47 మంది ఫిర్యాదు దారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా తెలియ చేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఎం.జె.వి భాస్కర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో

# నూతన ఆలయ ట్రస్ట్ కమిటీ ఎన్నిక

**గుంతకల్లు డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ఆలయ ధర్మకర్త తలారి శకుంతలమ్మ పరుశురాముడు ఆధ్వర్యంలో నూతన




కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఆలయ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షులుగా వి.శివ శంకరప్ప ఎక్స్ ఆర్ టి సి,కార్యదర్శిగా బి.మురారి ఎక్స్ ఆర్ టి సి,ఉపాధ్యక్షులుగా జె.రాధా,జాయింట్ సెక్రెటరీ జైరామ్ రెడ్డి,ట్రెజరర్ వై సుదర్శన్, ప్రచార కార్యదర్శిగా రత్న శివదామన్, జానకమ్మ ,కమిటీ మెంబర్స్ రోజా, భాస్కర్ ,సరోజ, స్వరాజ్యలక్ష్మి ,వరలక్ష్మి, విజయలక్ష్మి, విజయ కుమారి, రేణుకదేవి ,మృత తులసమ్మ ,కే.రత్న, మల్లేశ్వరి, గంగమ్మ ,అరుణ ,ప్రసాద్ బాబు, స్వర్ణ, ఉమామహేశ్వరి ,భాగ్య, రాధా, జయరాముడు ,శ్రీకాంత్ రావు, కమిటీని ఎన్నుకోవడం జరిగినది. అనంతరం తలారి పరశురాముడు మాట్లాడుతూ.... చాలా సంతోషకరమైన రోజు లక్ష్మీనారాయణ స్వామి సేవ కదలి వచ్చిన నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులకు ట్రస్ట్ బోర్డు సభ్యులకు అందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఇకనుండి అందరం ఒక మాటపై కలిసికట్టుగా కట్టుగా ఆలయ అభివృద్ధికి సేవకు ముందుకు సాగాలని అన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు శంకరప్ప మాట్లాడుతూ.... నాకు చాలా సంతోషంగా ఉందని ఇటువంటి దేవస్థానంలో సేవకుడైనందుకు ప్రతినిత్యం స్వామి వారి సేవలో ఉంటామని అన్నారు.కమిటీ సెక్రటరీ మురారి మాట్లాడుతూ మనసా వాచా కర్మ మా జన్మను స్వామివారి సేవకే అంకితం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నందకిషోర్ స్వామి, రాకేష్ స్వామి, చెన్న కేశవ స్వామి,నూతన ఆలయం కమిటీ కార్యవర్గం తదితరులు పాల్గొనడం జరిగినది.

మాలల సింహ గర్జన కార్యక్రమానికి తరలిన

# ఆలూరు తాలూకా నాయకులు

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 02 సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన మాలల సింహ గర్జన కార్యక్రమానికి కర్నూలు జిల్లా ఆలూరు



నియోజకవర్గం నుండి మాల మహానాడు నాయకులు తరలి వెళ్లి సింహ గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలల సింహగర్జన కార్యక్రమాన్ని నిర్వహించిన గడ్డం వెంకటస్వామి కుమారులు వివేక్ వినోద్ మల్లురవి నాగరాజు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మనువాదుల చెంత చేరి మాలలపై విషం చిమ్మె ఊహనా మేధావులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి బాబా సాహెబ్ అంబేద్కర్ మాలలకు కాదు యావత్ దేశ ప్రజలకు సేవ చేశారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న బిజెపి మాటలు వింటూ రిజర్వేషన్ కుట్ర నుండి బయటకు వచ్చి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తాలూకా మాల సోదరులు హెబ్బటం వన్నూరప్ప కురుకుంద గోపాల్ లింగంపల్లి మల్లి తదితరులు పాల్గొన్నారు.

# నిద్రావస్థలో ఫుడ్ సేఫ్టీ అధికారులు..!

గడువు ముగిసిన ఆహార పదార్థాలు ప్రమాదకరం


నాగలింగేశ్వర మండి మర్చంట్ అసోసియేషన్ ను సీజ్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి


ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు



**అనంతపురం డిసెంబర్ 02సూర్య న్యూస్ :** ఈ సందర్భంగా సాకే ఓబులేసు మాట్లాడుతూ ఫుడ్ పాయిజనింగ్ వల్ల అస్వస్థతకు గురవుతుంటారనే వార్తలు మనం తరచూ వింటుంటాం. కొన్ని సందర్భాల్లో ఇది ప్రాణాంతకంగానూ మారుతుంది. అయితే ఇందుకు గల ప్రధాన కారణాల్లో గడువు ముగిసిన ఆహారం తీసుకోవడం కూడా ఒకటి సాధారణంగా మనం తినే ప్రతీ ఆహార పదార్థానికి ఒక గడువు తేదీ ఉంటుంది. కానీ అనంతపురం నగరంలో పాతూరు పోస్ట్ ఆఫీస్ దగ్గరలో ఉన్న నాగలింగేశ్వర మండి మర్చంట్ లో కొన్న వస్తువులకు ఎక్స్పైరీ డేట్ అయిపోయినటువంటి వస్తువులు అమ్ముతున్నారు.నాసిరకం ఆహారపదార్థాలు అమ్ముతున్నారు. కావున నాగలింగేశ్వర మండి మర్చంట్ అసోసియేషన్ పై ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. క్వాలిటీ ఉన్నవి, గడువు ఉన్నవే అమ్ముతారనే గుడ్డి నమ్మకంతో ప్రజలు కొంటుటారన్నారు. అయితే అనుకోకుండా వంటలు చేసుకుని తిన్నా.. ఏం కాదులే అనుకొని తిన్నా.. ఎక్స్పైరీ డేట్ ముగిసిన పదార్థాలు ప్రాణాంతకమే అని నిపుణులు కూడా అంటున్నారన్నారు. ఎందుకంటే వాటిలో రసాయన మార్పులు జరుగుతాయన్నారు. అంతేకాకుండా సాల్మనెల్లా, ఇ. కొలీ లేదా లిస్టేరియా, ఇతర హానికర బ్యాక్టీరియాలు, ఫంగస్లు చేరుతుంటాయన్నారు.

## బైక్ లో కింద పడి ఇద్దరికీ తీవ్ర గాయాలు





**రాయదుర్గం డిసెంబర్02 సూర్య న్యూస్** గుమ్మగట్ట మండలం వెంకటం పల్లి గ్రామానికి చెందిన అనుమక్క, పాలయ్య, మండలంలోని గొల్లపల్లి గ్రామం నుండి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా అదుపుతప్పి కిందపడ్డారు, ఇద్దరికీ తీవ్రంగా గాయాలు కావడంతో రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి స్థానికులు తరలించారు, అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బాదుడే బాదుడు అన్నారు... మరి ఇప్పుడెందుకు....

# కరెంట్ చార్జీలను పెంచుతున్నారు

సూపర్ సిక్స్ హామీలకు తూట్లు పొడిచి, కరెంటు చార్జీల మోత మోగించిన బాబు కూటమి సర్కార్

గెలిచిన ఆరు నెలల్లోనే రెండుసార్లు కరెంటు చార్జీలు పెంచిన బాబు... బాబు షూరిటీ బాదుడుకు గ్యారెంటీ అన్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 02 సూర్య న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు ఈ ఆరు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చినా హామీలకు చంద్రబాబు ఇచ్చే గ్యారెంటీ ఏదని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే విరుపాక్షి ప్రభుత్వం తీరుపై ప్రశ్నించారు.ఈ సందర్భంగా సోమవారం కర్నూలు జిల్లా ఆలూరునియోజకవర్గకేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబు ష్యూరిటీ.. భవిష్యతు గ్యారంటీ అని టీడీపీ నేతలు ప్రచారం చేయగా.. వాస్తవ పరిస్థితి చూస్తే బాబు ష్యూరి టీ.. బాదుడుకు గ్యారంటీ అనేది స్పష్టంగా తెలుస్తోందని, ఆరు నెలల్లో రెండుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలకు వాతలు పెట్టిన చంద్ర బాబు, విద్యుత్ చార్జీలు పెంచి, తమపై నిందలు మోపడం దారుణమన్నారు. ఈ ఐదు నెలల్లోనే ప్రజలపై రూ.15,486 కోట్ల అదనపు భారం మోపితే.. చంద్రబాబు హయాంలో ఇప్పటి వరకు రూ.90 వేల కోట్ల భారం వేశారని ఎమ్మెల్యే విరుపాక్షి మండిపడ్డారు. విద్యుత్ రంగం పెనుసంక్షోభంలో కూరుకుపోవడానికి చంద్రబాబే ప్రధాన కారకుడని ఇప్పటికే దారుణంగా మండుతున్న నిత్యావసర సరుకుల ధరలు, పప్పు, ఉప్పు మొదలుకుని వంటనూనె వరకు ధరలు, స్కూల్ ఫీజుల మోతకు తోడు విద్యుత్ చార్జీల భారంతో సామాన్యుల నడ్డివిరుగుతోందన్నారు.పీపీఏలతో





రూ.87,500 కోట్లు ఆవిరి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వైయస్ఆర్సిపి ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెకీతో ఇంటర్ స్టేట్ ట్రాన్స్మి షన్ ఛార్జీ (ఐఎస్ఈసీ)తో కలిపి యూనిట్ విద్యుత్ రూ.2.49కే సరఫరా చేసేలా ఒప్పందం చేసుకుందన్నారు.అంత తక్కువ ధరకే సౌర విద్యుత్ అందుబాటులోకి రావడం వల్ల ప్రభుత్వానికి ఏటా రూ.4,400 కోట్లు ఆదా అవుతుందని,ఈ విధంగా 25 ఏళ్లలో రూ.1.10 లక్షల కోట్లు ఆదా చేస్తే సంపద సృష్టించినట్టే కదా అని చెప్పారు.అదే చంద్రబాబు ప్రభుత్వం 2014-19 మధ్య విండ్ పవర్కు సంబంధించి 3,494 మెగావాట్లకు 133 ఒప్పందాలు చేసుకోగా, గరిష్ఠంగా రూ.4.48కు అవగాహన కుదిరిందన్నారు.ఇక సోలార్ ఎనర్జీ ఒప్పందాలు చూస్తే చంద్రబాబు 2,400 మెగావాట్లకు చేసుకున్న ఒప్పందం యావరేజ్ ప్రైజ్ రూ.5.90.అదే మా ప్రభుత్వం రూ.2.49కే ఒప్పందం చేసుకుంది.అంటే బాబు హయాంలో కన్నా మా హయాంలోనే రూ.3.41 తక్కువని తెలిపారు.అలాగే 2014-19 మధ్య పాలించిన చంద్రబాబు దిగిపోయే నాటికి రూ.86,215 కోట్లు అప్పుల ఊబిలోకి డిస్కమ్లు వెళ్లిపోయాయని వివరించారు. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా గతంలో చంద్రబాబుకు సపోర్ట్ చేసి, ప్రస్తుతం అక్రమ బియ్యం గళం విప్పి, నన్నే ఆరు నెలలుగా ఇబ్బంది పెట్టారు అనడం అసలు పవన్ కళ్యాణ్ ప్రభుత్వంలో ఉన్నారా ప్రతిపక్షంలో ఉన్నారా అన్న అనుమానం ప్రజలు వ్యక్తం చేస్తున్నారని ఎద్దేవ చేశారు. అలాగే ప్రతిపక్షంలో ఉంటూనే అవినీతి చేస్తున్నారని చెప్పటం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు బాబు మాయమాటలున్నవి మోసపోరాదని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు పరచాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గిరి, అరికెర వీరేష్, ఎంపిటిసి భాస్కర్,కార్యకర్తలు బివిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో...

# బాల్య వివాహానికి బ్రేక్

**గోరంట్ల డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** మైనారిటీ తీరని మైనర్ బాలికకు పెద్దలు చేస్తున్న వివాహాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సోమవారం అడ్డుకున్నారు.పట్టుమని పదహారేళ్లు కూడా లేని అమ్మాయికి 26 ఏళ్ల యువకుడితో పెళ్లి చేయాలని రెండు కుటుంబాల వారు



భావించారు. ఇచ్చిపుచ్చుకోవడాలు అన్నీ పూర్తియ్యాయి. అమ్మాయి మరో రెండ్రోజుల్లో పెళ్లి పీటలెక్కబోతునట్లు అందిన పక్కా సమాచారం మేరకు ఐసీడీఎస్ సహా ఇతర శాఖల అధికారులు రంగంలోకి దిగారు. కట్ చేస్తే పెళ్లి ఆగిపోయింది,శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్లకు అనుకొని ఉన్న గుమ్మయ్యగారిపల్లిలో ఈ ఘటన జరిగింది, గ్రామానికి చెందిన ఓ అమ్మాయి(16) పుట్టపర్తి మండలంలోని ఓ గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంచదువుతోంది. ఆమె చదువు అలా కొనసాగుతుండగానే..కుటుంబ సభ్యులు తమ బరువు దింపుకోవాలను కున్నారు. బెంగళూరులోని ఓ ప్రయివేటు సంస్థలో పని చేసే 26 ఏళ్ల కుర్రాడికిచ్చి తమ అమ్మాయిని పెళ్లి చేయాలనిసంకల్పించారు. రెండు కుటుంబాల వారు మాట్లాడుకున్నారు. కట్నకానుకలు అన్నీ మాట్లాడేసుకున్నారు, బుధవారం బాల్య వివాహం జరగాల్సి ఉంది. అంతలోనే ఐసీడీఎస్ గోరంట్ల మండల సూపర్ వైజర్ అయ్యగారి రజితకు సమాచారం అందడంతో ఆమె వెంటనే అంగన్వాడీ వర్కర్లను అప్రమత్తం చేశారు. మహిళా పోలీసులు, గ్రామ కార్యదర్శులనూ సిద్ధం చేశారు. మూకుమ్మడిగా గ్రామానికి చేరుకొని ఐసీడీఎస్ సూపర్ వైజర్ అయ్యగారి రజిత ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు సౌమ్య, లక్ష్మీ ప్రసన్న, మహిళా పోలీస్ ఎం.ఎం.గ్లోరి, అంగన్వాడీ వర్కర్లు విజయ మ్మ, పద్మను వెంటబెట్టుకొని గుమ్మయ్యగారిపల్లికి సోమవారంచేరుకున్నారు. పెళ్లి ఏర్పాట్లలో ఉన్న రెండు కుటుంబాల వారిని కలుసుకున్నారు. అమ్మాయి, అబ్బాయితో విడివిడిగా మాట్లాడారు వారి వారి తల్లిదండ్రులతో విడివిడిగా, మరోసారి రెండు వర్గాల వారిని ఒకటి చేసి గట్టిగా కౌన్సెలింగ్ ఇచ్చారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, తలెత్తే సమస్యలు, చట్ట ప్రకారం పడే శిక్ష గురించి సూపర్ వైజర్ రజిత వివరించారు. బాల్య వివాహాలు చేసినా, హాజరైనా కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. వారితో రాతపూర్వకంగా రాయించుకున్నారు. ఆ విధంగా బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు.

**అదే ఇంట్లో బడి మానేసిన అబ్బాయి గుర్తింపు:-** గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లిలో బాల్య వివాహాన్ని అడ్డుకునేందుకు వెళ్లిన అధికారుల బృందానికి ఏడో తరగతితో బడి మానేసిన పిల్లాడు కంట పడ్డాడు. చదువు విలువ గురించి వివరించారు. చదువుకోకపోతే జీవితం ఎంత దయనీయంగా, భయంకరంగా ఉంటుందో అర్థమయ్యేలా విడమరిచి చెప్పారు. అనంతరం ఎం.ఈ.ఓ తో ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజిత ఫోన్ లో మాట్లాడారు. తిరిగి స్కూల్ లో చేర్పించేలా సూచించారు. ఒకటి, రెండు రోజుల్లో డ్రాపవుట్ ను తిరిగి స్కూల్ లో చేర్పిస్తామని ఎం.ఈ. ఓ. తెలిపారు.

ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

**గుంతకల్లు డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** ఎస్ కే పి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య ఆధ్వర్యంలో కళాశాల 'రెడ్ రిబ్బన్ క్లబ్' మరియు 'ఎన్ఎస్ఎస్' సంయుక్త ఆధ్వర్యంలో ఎయిడ్స్







దినోత్సవం జరుపుకోవడం జరిగినది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు పట్టణ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ .జి. శివానంద ,రోటరీ క్లబ్ సెక్రటరీ డాక్టర్ బి .శ్రీనివాసులు , రోటరీ క్లబ్ పూర్వ అసిస్టెంట్ గవర్నర్ ఉమా వక్కల మరియు రోటరీ క్లబ్ పూర్వ ప్రెసిడెంట్ జి. శ్రీకాంత్ పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మయ్య మాట్లాడుతూ.... HIV ఏ విధంగా సిడి ఫోర్ కణాలను నిర్వీర్యం చేసి ఎయిడ్స్ కు కారణమవుతుందో వివరించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ ,అందుబాటులో ఉన్న వైద్య చికిత్స గురించి, పౌష్టిక ఆహారం గురించి వివరించారు . అలాగే విద్యార్థులు సరైన నడవడి కలిగి చదువుపై దృష్టి పెట్టి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ,వ్యాధికి కారణమైన చెడు అలవాట్ల జోలికి వెళ్లకుండా తమ ఆరోగ్యం ,కుటుంబ ఆరోగ్యం కాపాడుకోవాలని కోరారు.అనంతరం ఆర్ఆర్సి తరపున కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం. ఓబులేసు , ఆర్ఆర్సి కోఆర్డినేటర్ బీ జమీల, బీబీ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్. నారాయణ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్లు ,డ్రైనేజీలపై ప్రత్యేక దృష్టి

మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

**జగ్గయ్యపేట డిసెంబర్2 సూర్యన్యూస్ :** పట్టణంలోని రోడ్లు, డ్రైనేజీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లుగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేందర్ రావు అన్నారు. స్థానిక రెండవ వార్డ్ నందు సుమారు 5 లక్షల రూపాయల నిధులతో నిర్మించబోతున్న రోడ్డు పనులకు సోమవారం చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలోని రోడ్లు,డ్రైనేజీలపై ప్రత్యేక దృష్టి సారించామని జగ్గయ్యపేట పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గతంతో పోలిస్తే శానిటేషన్ వ్యవస్థ మెరుగైనట్లుగా ఉందని, ప్రజల నుండి ఫిర్యాదులు తగ్గాయని అన్నారు. స్థానిక శాసనసభ్యులు తాతయ్య జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధికై కృషి చేస్తున్నారని, పట్టణాన్ని రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందేలా జగ్గయ్యపేట పురపాలక సంఘం ముందుకు వెళుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,పట్టణ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు,జనసేన నాయకులు,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు అబద్దాల కోరు...!

బాబు ష్యూరిటి.. బాదుడు గ్యారంటీ... జిల్లా వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి

**మంత్రాలయం డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అబద్దాల కోరు అని,బాబు ష్యూరిటి.. భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ ఎల్లోమీడియా తెగ ప్రచారం చేస్తుంటే వాస్తవ పరిస్థితిని బట్టి బాబు ష్యూరిటి.. బాదుడు గ్యారంటీ అని ప్రజలకు స్పష్టంగా తెలుస్తుందని కర్నూలు జిల్లా వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రాంపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఎన్నికల ముందు చంద్రబాబు ఎక్కడ వెళ్ళినా, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే కరెంట్ చార్జీలు తగ్గిస్తామని అబద్ధపు హామీ ఇచ్చి,అధికారం చేపట్టిన ఆరునెలల్లో ప్రజలను నట్టేట ముంచి కరెంట్ చార్జీలను రెండు సార్లు పెంచి,ప్రజలపై దాదాపు 15వేల కోట్ల రూపాయలు అదనపు భారం వేశారని ఆయన మండిపడ్డారు.అలాగే సూపర్ సిక్స్ అంటూ తల్లికి వందనం అంటూ నీకు 15వేలు,నీకు 15వేలు అంటూ ప్రజలను బురిడీ కొట్టించిన ఘనుడు చంద్రబాబు అని, బెల్ట్ షాపులపై బెల్ట్ తీస్తామంటునే,రాష్ట్రంలో తమ కార్యకర్తల కోసం ఊరూరా



బెల్ట్ షాపులు తెరిచి మద్యం ఏరులై పారుతున్న విషయం ఎల్లో మీడియా తెలియదా అని ఎద్దేవా చేశారు.వైకాపా సోషల్ మీడియాను అణగదొక్కాలని ఉద్దేశంతో సోషల్ మీడియా యాక్టివిస్టుల పట్ల పోలిసుల వేదింపులు చేయడం తగదన్నారు.తాము అధికారం చేపట్టిన వెంటనే తాజాగా ఇంటి గుమ్మం దగ్గరే పౌర సేవలను అందిస్తామని అంటూనే వాలింటర్ల వ్యవస్థను రద్దు చేసి,2.60 లక్షల మంది వాలింటర్లను దారుణంగా మోసం చేసింది చంద్రబాబు కాదా అని ప్రదీప్ రెడ్డి దుయ్యబట్టారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపీ నేతలు జి. భీమారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, మురళీ రెడ్డి, ,చెట్నహల్లి గ్రామ సర్పంచ్ అంజినేయులు, మాజీ సర్పంచ్లు అలింగప్ప,వెంకటేష్,సింగరాజన హళ్ళి మాజీ సర్పంచ్ నర్సప్ప, యంపీటీసి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 03 డిసెంబర్, 2024

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోని

# ఉన్నత స్థాయికి ఎదగాలి

**- ఆలూరు ఎస్సై దిలీప్ కుమార్.**




**కర్నూలు బ్యూరో డిసెంబర్0 2 సూర్య న్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కర్నూలు జిల్లా ఆలూరు మండల ఎస్సై దిలీప్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం ఆలూరు మండలం లోని హరికేరా గ్రామ శివారులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్య తోపాటు క్రమశిక్షణ అవసరమని, అందుకే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఎటువంటి వ్యసనాలకు అలవాట్లకు లోను కాకుండా ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకోవాలని సూచించారు. అలాగే రాబోయే పదవ తరగతి పరీక్షలలో కూడా విద్యార్థులు మంచి మార్కులను సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే తమ ఆశయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నలో సస్యరక్షణపై రైతులకు శిక్షణ

**జగ్గయ్యపేట డిసెంబరు02 సూర్యన్యూస్ :** వత్సవాయి మండలంలోని మక్కపేట గ్రామంలో డాక్టర్ కేఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)వారు మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణపై రైతులకు శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రోగ్రాం కోఆర్డి నేటర్ డాక్టర్ అచ్యుతరాజు, సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ కత్తెర పురుగు పంట అన్ని దశలలో ఆశిస్తుంది కనుక తప్పనిసరిగా లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని, దానితోపాటుగా వేపనూనె మరియు క్రిమి సంహారక మందులను కూడా సమయానుసారంగా ఉపయోగించుకోవాలని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మల్లెల గాంధీ, విస్తరణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ వెంకట రెడ్డి,ఎంపిటిసి కొండబోలు నాగేశ్వరరావు,యంగ్ ప్రొఫెషనల్ శోభిత,సాయి గోపి, విహెచ్ఎ దివ్య పాల్గొన్నారు.

## అరబిందో సంస్థ ప్రస్తావనను...

# పవన్ ఎందుకు తెచ్చారన్న పేర్ని నాని



**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 02సూర్య న్యూస్** కాకినాడ పోర్ట్ నుంచి పెద్ద ఎత్తున బియ్యం అక్రమంగా తరలిపోతోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మండిపడ్డ సంగతి తెలిసిందే. పవన్ కాకినాడ పర్యటన గురించి వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని స్పందిస్తూ... స్టెల్లా షిప్ ను తనిఖీ చేసిన పవన్ కల్యాణ్ కెన్ స్టార్ షిప్ ను ఎందుకు వదిలేశారని ప్రశ్నించారు. ప్రస్తుత ఆర్థికమంత్రి వియ్యంకుడు ఆ షిప్ లో బియ్యం తరలిస్తున్నారనే సమాచారం ఉందని చెప్పారు. కెన్ స్టార్ షిప్ లోకి వెళ్లేందుకు అనుమతించలేదని పవన్ చెపుతున్నారని... అక్కడే ఉన్న అధికారులు కాకుండా ఇంకెవరు అనుమతి ఇవ్వాలని ప్రశ్నించారు. కెన్ స్టార్ షిప్ లోకి వెళ్లవద్దని పవన్ కు చంద్రబాబు చెప్పారా? అని అడిగారు. కాకినాడ పోర్ట్ యజమాని రాష్ట్ర ప్రభుత్వమని... అయినప్పటికీ అరబిందో కంపెనీ ప్రస్తావన ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. తన ప్రశ్నలకు కూటమి ప్రభుత్వం సమాధానాలు చెప్పాలని పేర్ని నాని డిమాండ్ చేశారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సమగ్ర

# విచారణ జరపాలి

**సర్వేలో ఇంటి నెంబరు తొలగించాలి**

**ఐటీడీఏ పీవో ఆధ్వర్యంలో ఆర్డిఓ విచారణ జరపాలి**




**చర్ల డిసెంబర్ 02సూర్య న్యూస్** మండలంలో లక్ష్మీ కాలనీ ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సమగ్ర విచారణ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు అన్నారు కామ్రేడ్ బిఎస్ రామయ్య భవన్లో జరిగిన సమావేశంలో మాట్లాడు తూ ప్రభుత్వం పేద ప్రజల కొరకు ఇచ్చిన ఇళ్లను కొంతమంది ప్రతినిధులు దళారులు అమ్ము కోవడం సరైన విధానం కాదని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఇండ్లకు అమ్మకానికి అనుమతి ఎవరిచ్చారని కరెంటు మీటర్లు ఎలా వచ్చాయని అమ్మకాలు జరిపిన వ్యక్తులపై కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ ఆస్తులను సొంత ఆస్తుల అమ్ముకోవడం దురదృష్టకరమని ఇందులో గతంలో ప్రజాపతి నిధులు హస్తం ఉన్నదని దీనిపై సమగ్ర విచారణ చేయాలని తెలంగాణ సర్వే లో వారి యొక్క వివరాలు నమోదు చేయకుండా నిలిపివేయాలని దీనికి పూర్తిస్థాయిలో అధికారులు సహకరించాలని గతంలో కూడా సిపిఎం పార్టీగా మండల తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసినామని కానీ స్పందించే పరిస్థితి లేదని కావున ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి అమ్మకం చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ చేసి అసలైన పేదలకు ఇండ్లను పంపిణీ చేయాలని అన్నారు దీనికి ప్రత్యేకంగా భద్రాచలం ఐటిడిఏ పిఓ మరియు ఆర్డిఓ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ విషయంలో జోక్యం చేసుకొని విచారణ చేయాలని లేని పక్షంలో భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కారం నరేష్, బందెల చంటి, అమర్ బాలాజీ, పొడుపు గంటి సమ్మక్క, దొడ్డి హరి, నాగ వర్మ, బి నవీన్, షారోన్, వరదల, వరలక్ష్మి పాల్గొన్నారు.

## కోటప్ప కొండ చిలకలూరిపేట రహదారి మరమ్మతుల

# పరిశీలించిన మంత్రి జనార్ధన్ రెడ్డి



**చిలకలూరిపేట డిసెంబర్ 02సూర్య న్యూస్ :** కోటప్ప కొండ చిలకలూరిపేట రహదారికి జరుగుతున్న మరమ్మతులను సోమవారం నాడు ఎడవల్లి గ్రామంవద్ద రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి బి సీ జనార్ధన్ రెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు,రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా, యర్రమాసు రవీంద్ర లు,శాలవ తో సత్కరించారు.

# కార్తీక మాస వనసమరదన ముగింపు ఉత్సవాలు

**దేవరపల్లి డిసెంబర్ 02 సూర్య న్యూస్** మండలం లో పల్లంట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాస వనసమారాధన మహోత్సవాల్లో ముగింపు సందర్భంగా ఆలయం వద్ద మానవతా సభ్యులు నల్లమాటి లలిత, మద్దిపాటి బిందు,కొయ్యలమూడి గీత, ఆచంట స్వాతి, పద్మజ బృందం విద్యార్థులకు క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నారు విజేతలు అయిన విద్యార్థులకు చాగల్లు మండల మానవత చైర్మన్ జుజ్జవరపు వెంకట కృష్ణ ప్రసాద్, చాగల్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఆళ్ల వీర వెంకట సత్యనారాయణ, మానవత కన్వీనర్ ఆలపాటి లక్ష్మణరావు, బొడ్డు రాజు, జుట్ట కృష్ణమూర్తి ఆలయ ప్రధాన అర్చకులు వై. సుజనా శర్మ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు బలుసు సత్యనారాయణ తదితరులు బహుమతులు ప్రధానం చేసినారు. ఈ సందర్భంగా చాగల్లు లయన్స్ క్లబ్ చైర్మన్ ఆళ్ల వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు నూతన ఉత్సాహం మరియు ప్రతిభను వెలుగు తీయుటకు ఈ పోటీలు



తోడ్పడతాయని తెలియజేసినారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు మరియు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మానవత సభ్యులను అభినందించి నారు. ఈ కార్యక్రమంలో బహుమతులను మానవత సభ్యులు బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు స్పాన్సర్ చేసినారు



ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మరియు పాల్గొన్న విద్యార్థులకు అందరికీ నోట్ బుక్స్, పెన్స్ అందించినారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను

# వెంటనే తగ్గించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య**

**హాలహర్వి డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని,స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు



చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలు పెంపుదలను ఖండిస్తూ సోమవారం హాలహర్వి స్థానిక సిపిఐ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయంలో తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణ చట్టాలను అప్పటి ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు వ్యతిరేకించారని, నేడు అధికారానికి వచ్చిన ఆరు మాసల్లోనే అదే విద్యుత్తు చట్టాన్ని అమలు చేయడం దుర్మార్గమని,ఈ చర్య రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేకూర్చడమేనని విమర్శించారు. గత ప్రభుత్వం కంటే టిడిపి,జనసేన, బిజెపి కూటమి విద్యుత్ భారాలను శర వేగంగా రాష్ట్ర ప్రజలపై మోపుతున్నాయని,ఇది కేవలం కార్పొరేట్ విధానాలను పెంచి పోషించడమేనని తెలిపారు. అదానీ అక్రమాలను ప్రపంచానికి వెలుగు చాటినప్పటి నుంచి మన రాష్ట్రంలో బాబు, జగన్, పవన్ కవచంలా నిలిచారని, ఇది రాష్ట్ర ప్రజలకు నమ్మకద్రోహాన్ని తలపెట్టినట్లేనని విమర్శించారు.కావున వెంటనే రూ.17 వేల కోట్ల ట్రూ అప్ చార్జీల భారాన్ని రద్దు చేయాలని,ఆ భారాన్ని ప్రభుత్వమే భరించాలని, పెంచిన ట్రూ ఆఫ్ విధానాన్ని పూర్తిగా ఉపసం హరించుకోవాలని, టిడిపి కూటమి ఎన్నికల వాగ్దానాన్ని అమలు చేయాలని, కేంద్రం విద్యుత్ సవరణ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని, పెట్టిన మీటర్లు తొలగించాలని, ఎస్సీ, ఎస్టీ, వృత్తి దారులందరికీ 200 నుంచి 350 యూనిట్లు ఉచితంగా ఇవ్వాలని, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సెకీతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని, ఆర్థిక నేరానికి పాల్పడిన అదానీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాముడు, వన్నూర్ వలి, లింగప్ప నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు.

## కూటమి హయాంలో జోరుగా

# అభివృద్ధి పనులు

**హొళగుంద డిసెంబర్0 2 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలు జోరుగా సాగుతూ గ్రామాలు అభివృద్ధి పథంలో



దూసుకెళ్తున్నాయి.ఈ నేపథ్యంలో మండల కేంద్రం 4 వ వార్డ్ లోని ప్రధాన రహదారిలో కొత్త డ్రైనేజీ నిర్మాణం శరవేగంగా సాగుతోంది. ఈ రోడ్డులో నిత్యం పెద్ద సంఖ్యలో ప్రజలు, రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు పెద్ద సంఖ్యలో తిరుగుతూ ఉంటాయి. దీంతో ఈ దారిలో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనేవారు.అయితే ఇప్పుడు ఈ ప్రధాన దారిలో కొత్త డ్రైనేజీ నిర్మాణం చేపట్టి రోడ్డు వెడల్పు చేయడంతో ఈ దారిలో రాకపోకలకు ఇబ్బందులు తొలిగిపోనున్నాయి. ఈ రోడ్డులో కొత్త డ్రైనేజీ నిర్మాణం చేపట్టి,రోడ్డు వెడల్పు చేయడంతో స్థానికులు,రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్దుల్ సుబాన్, మోయిన్, తెలుగుదేశం పార్టీ మైనారిటీ యువకులు సద్దాం, ఖాదర్,మహమ్మద్,స్థానికులు అబ్దుల్ సలాం, ఇస్మాయిల్, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## భోగేశ్వరుని తలుచుకుంటే

# భోగభాగ్యాలు కలుగునుంట

**పామిడి డిసెంబర్ 02 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయం శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి పేరుగాంచినది భోగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం మూల విరాట్ కి ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు అర్చనలు ఆలయ ప్రధాని అర్చకుడు రాము ఆలయ అధికారి కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం భక్తాదులు మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి తలుచుకుంటే భోగభాగ్యాలు కలగటం నిజం ఎందుకంటే కొన్ని సంవత్సరాల నుండి ఇక్కడ ఉన్నటువంటి మూలవిరాట్ రాయలసీమలో ఎక్కడ కూడా లేదు ఎందుకంటే




గతంలో నాగు పాము శివలింగానికి తాడులా చుట్టూ వేసుకున్నందున పాము ముడి గా పేరు కాల్చినది కాలక్రమమైన రోజులు మారాకొద్ది ఈ గ్రామాన్ని పామిడి అని పిలుస్తున్నారు ఎందుకంటే ఇంత పవిత్రమైన దేవాలయంలో స్వామివారి దర్శించుకుంటే ఎవరికైనా భోగభాగ్యాలు కలుగునని భక్తాలు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం

# అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

**పెడన డిసెంబరు 02 సూర్య న్యూస్:** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తాసిల్దార్ కార్యాలయంలో అధికారులు అర్జీలు స్వీకరించారు. ప్రతి సోమవారం ప్రతి కార్యాలయంలో




ప్రజా సమస్యలపై అర్జీలను స్వీకరించే ప్రజావాణి నిర్వహించేవారు. కూటమిప్రభుత్వం వచ్చిన తర్వాత కార్యాలయాలు అన్నీ కూడా మండల తాసిల్దార్ కార్యాలయంలోనే ప్రజా సమస్యలపై అర్జునుడు స్వీకరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం పెడన మండల తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యక్రమాన్ని నిర్వహించి ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. తాసిల్దార్ కార్యాలయంలోఒకే చోట అన్ని శాఖల వారు పాల్గొనడంతో సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని భావించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మున్సిపల్ కమిషనర్, పోలీస్ స్టేషన్ నుంచి ఎస్ఐ, విద్యాశాఖ, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, డ్రైనేజీ, ప్రాథమిక ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ శాఖ, వెటర్నరీ, డిపార్ట్మెంట్లు ప్రజా సమస్యల పరిష్కార కోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి స్వీకరించే అర్జీలు డిపార్ట్మెంట్లు పరంగా పరిష్కరించే విధంగా ఉంటే అక్కడక్కడ అక్కడకే అందరు అధికారులు ఉంటారు కాబట్టి సమస్య పరిష్కారం అవుతుందని ప్రభుత్వం మండలంలోని అన్ని కార్యాలయాల అధికారులను మండల తాసిల్దార్ కార్యాలయంలోనే ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యక్రమంలో పాల్గొనాలని తెలపడంతో ప్రజలు తమ తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలను అధికారులకు అందజేశారు. ఒకే వేదికపై అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు ఉండటం తో సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్య క్రమంలో మండల తాసిల్దార్ కే అనిల్ కుమార్, ఎంపీడీవో జయరాము, మున్సిపల్ కమి షనర్ ఎం.గోపాల్ రావు,ఎస్సై జి.సత్యనారాయణ,అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొన్నారు.

## చిలకలడోణ గ్రామంలో నీటి కొరతను వెంటనే...

# పరిష్కరించాలి : సిపిఎం పార్టీ డిమాండ్

**మంత్రాలయం డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** గ్రామంలో నెలకొన్న త్రాగు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి హెచ్ జయరాజు నాయకులు తిక్కన్న రాముడు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని చిలుకలడోణ గ్రామంలో గ్రామ ప్రజలతో ఖాళీ బిందెలను చేత పట్టుకుని రోడ్డుపై ధర్నా తో బైఠాయించి రాస్తారోకో చేపట్టి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి, మండల ఇన్చార్జి విశ్వనాథ్ రెడ్డితో కలిసి గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎఈ వెంకట రాముడికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిలకలడోణ గ్రామంలో సుమారు 15 నెలలుగా త్రాగు నీరు సరిగా రాకున్నప్పటికీ పట్టించుకునే అధికారులు కరువయ్యారని ఆవేధన వ్యక్తం చేశారు. గ్రామంలో త్రాగు నీరు లేక వృద్ధులు వికలాంగులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మంత్రాలయం నుంచి చిలకలడోణ గ్రామం వరకు గతంలో వేసిన ఎస్ఏపి పైప్ లైన్ ద్వారా నీళ్లు రావడం లేదని పాత పైప్ లైన్ తొలగించి కొత్త పైప్ లైన్ వేయాలని ప్రతి ఇంటికి కొళాయిలు ఏర్పాటు



చేయాలని ప్రతి కాలనీలో నీటి చిన్న ట్యాంకులు ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ కోతలు లేకుండా చూడాలని, ఒక వేళ విద్యుత్ కోతలు ఉంటే సమయ పాలన పాటించాలని సూచించారు. నెలకు ఒకసారి ఎస్ఎస్ ట్యాంక్ ను శుభ్రం చేయాలని గ్రామస్తులకు నీటిని సక్రమంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు. బి రాముడు మాజీ సర్పంచ్ బి నర్సన్న ఎండి షఫీ




వెంకటేష్ వికలాంగుల సంక్షేమ సంఘం నాయకుడు బి పెద్దయ్య వై మాదన్న హోటల్ వెంకటరెడ్డి ఉస్కప్ప రంగమ్మ పెద్దయ్య సిపిఎం కార్యకర్తలు రాజు దేవపుత్ర దానియేలు ప్రకాశం అంజి వినోద్ కుమార్ మహానంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# అద్యంతం ఆధ్యాత్మికంగా... మణికంఠుని మండల పూజ

**వివిధ వాయిద్యాలతో కోలాటాలతో చిందులేసిన అయ్యప్పలు**

**అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన పులివెందుల పురవీధులు**

**పులివెందుల డిసెంబర్02 సూర్య న్యూస్ :** పట్టణ పరిధిలో సోమవారం నిర్వహించినటువంటి మణికంఠుని మండల పూజా కార్యక్రమాలు ఆద్యంతం ఆధ్యాత్మికంగా కొనసాగగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి వివిధ వాయిద్యాలు కోలాటాలతో అయ్యప్పలు చిందులు వేయగా అయ్యప్ప శరణు ఘోషతో పులివెందుల పురవీధులు మారుమోగాయి. పులివెందుల పట్టణ పరిధిలో సోమవారం నుంచి అయ్యప్ప పడిపూజ కార్యక్రమా లు వైభవంగా కొనసాగుగా వాటిలో భాగంగా స్థానిక మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు అయ్యప్పకు ఉదయాస్తమాను ప్రత్యేక పూజలు అష్టోత్తర శతనామావళి పంచామృతాభిషేకాలతో అభిషేకం అనంతరం ప్రత్యేక అలంకరణలో మణికంఠుడు భక్తులకు దర్శనమిచ్చారు. సాయంకాల సమయాన మణికంఠుని గ్రామోత్సవం కన్నె స్వాముల కలశారాధనతో చిన్నారుల దీపాల వెలుగులలో కేరళ మంగళ వాయిద్యాలు కోలాటాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అనుకుంటున్న రామోత్సవం కన్నుల పండుగగా కొనసాగాయి ఈ సందర్భంగా హాజరైనటువంటి సమస్త భక్తజనానికి ఆలయ కమిటీ అన్నదాన ప్రసాదాలను అందించారు. గ్రామోత్సవ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలను చేపట్టారు.





# ఉపాధ్యాయుడు లక్ష్మణరావుకు అరుదైన గుర్తింపు

**జగ్గయ్యపేట డిసెంబర్0 2 సూర్యన్యూస్** స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సమగ్ర శిక్షణ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడ లోని లయోలా కళాశాలలో 1వ తరగతి, 2 వ తరగతి బోధిస్తున్న ఎన్టీఆర్ జిల్లా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు నవంబర్ 25వ తేది నుండి 30 వ తేదీ వరకు 6 రోజులు పాటు జరిగిన ఎఫ్ యల్ యన్ ( ఫౌండేషనల్ లిటరిసీ అండ్ న్యూమరసీ )శిక్షణ కార్యక్రమంలో విద్యా ,బోధనోపకరణ, ఆటలు పాటలు సాంస్కృతిక ,యోగా, ధ్యానం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమాలు పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ధర్మవరప్పాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పర్చా లక్ష్మణరావు' నా చిట్టి చేతులు చక్కని రాతలు చక్కని రాతలు నేర్వలేదయ్యో ' పాటను పాడారు.ఈ పాటకు గోల్డ్ మెడల్ ను, ఫోటోగ్రఫీ ఫోటీలో బెస్ట్ ఫోటో గ్రాఫర్ గా ఫస్ట్ ప్రైజ్ ప్రశంసా పత్రాలు ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష రాష్ట్ర పరిశీలకులు పైడి వెంకట రమణ చేతులు మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలోఎన్టీఆర్ జిల్లా ఎఎంఓ అశోక్, ఎన్టీఆర్ జిల్లా జిసీడీవో శాంతి ,విజయవాడ ఎంఈఓ విజయరామారావు, ఎ కొండూరు ఎంఈఓ కేశవరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగ్గయ్యపేట ఎంఈఓ చిట్టిబాబు లక్ష్మణరావు కుఅభినందనలు తెలిపారు..



# పోగొట్టుకున్న 450 సెల్ ఫోన్ల భారీ రికవరీ

**5 విడతలలో మొత్తం ఇప్పటివరకు 1843 రికవరీ, వీటి విలువ**

**సుమారు 3,14,50,000/- రూపాయలు**

**సంతోషాన్ని వ్యక్తం చేసిన బాధితులు**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 02 సూర్య న్యూస్:** ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్లు మిస్సింగ్ కేసుల విషయంలో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో





పోగొట్టుకున్న మొబైల్స్ ను బాదితులకు అందజేసే నిమిత్తం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అత్యధిక సాంకేతిక పరిజ్ఞానం ను ఉపయోగించి CEIR అప్లికేషన్ ద్వారా మిస్సింగ్ మొబైల్ ఫోన్లను గుర్తించి రికరీ చేయడం జరిగింది.మొత్తం CHAT BOT/ CEIR ద్వారా ఇప్పటివరకు రూ. 3,14,50,000/- విలువ చేసే 1843 సెల్ ఫోన్ లను రికవరీ చేసి బాదితులకు అందచేయటం జరిగినది. ఈరోజు ఎస్పీ చేతుల మీదుగా మొబైల్ ఫోన్లను సంబంధిత వ్యక్తులకు అందజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ CEIR సేవలను ప్రజలు వినియోగించుకోవాలని, ఫోన్ చోరీకి గురైన మిస్సయిన వారు ఈ CEIR అప్లికేషన్ ను ఉపయోగించుకుంటే వారు పోగొట్టుకున్న సెల్ ఫోన్ లు రికవరీ చేయటం సులభం అవుతుంది అని అన్నారు. ఇలా మిస్సైన మొబైల్ ఫోన్లు ఎవరికైనా దొరికితే వారు ఆ సెల్ ఫోన్లను వారి సొంతానికి వాడుకోవడం గానీ మరియు గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా బిల్లులు లేని సెల్ ఫోన్లలను కొనడం గాని చేయకూడదని, మీకు దొరికిన సెల్ ఫోన్లలను దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి అందజేయాలని తెలియజేశారు.జిల్లా ఎస్పీ సెల్ ఫోన్ లను రికవరీ చేసిన సోషల్ మీడియా అండ్ సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావుని, ఐటీ కోర్ టీం SI అయ్యప్ప రెడ్డి ని మరియు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించినారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన CEIR వెబ్సైటు https://www.ceir.gov.in లో కూడా దొంగలించబడ్డ ఫోన్ ల కొరకు ఫిర్యాదు నమోదు చేసుకోగలరని తెలియచేయడం జరిగింది.

# అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించండి

**పొరపాట్లు లేకుండా పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ ఆడిట్ నిర్వహించండి : చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ చిన్నా రావు**

**కర్నూలు డిసెంబర్ 02 సూర్య న్యూస్** అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ చిన్నా రావు పేర్కొన్నారు.సోమవారం విజయవాడ సిఎంఓ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) గ్రీవెన్స్ ఆడిట్ శిక్షణ కార్యక్రమాన్ని చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ చిన్నా రావు నిర్వహించారు.ఈ సందర్భంగా చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) గ్రీవెన్స్ లో వచ్చిన ఆర్జీలకు ఎండార్స్మెంట్ లు స్పష్టంగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ ఆడిట్ ను పొరపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా అధికారులకు సూచించారు.. ఆడిట్ పనులను కంప్యూటర్ ఆపరేటర్ లతో కాకుండా సంబంధిత శాఖల హెచ్ఓడి లతో చేయించాలని పిజిఆర్ఎస్ నోడల్ అధికారిని ఆదేశించారు.. పిజిఆర్ఎస్ లో శాఖల వారిగా ఏ సబ్జెక్ట్ మీద ఎక్కువ అర్జీలు వస్తున్నాయి, ఏ ప్రాంతం నుండి వస్తున్నాయి అనే వాటిని కోన్టౌర్ మ్యాపింగ్ చేసుకోవాలన్నారు.... ఏట్ టూ వ్యూ లో కేసులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు





చూసుకోవాలన్నారు.. సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా జిల్లాల వారీగా రేటింగ్ లు ఇచ్చే ప్రక్రియ కూడా త్వరలో ప్రారంభం కానుందన్నారు.. పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ కి సంబంధించి శాఖల వారీగా అనాలసిస్ డేటా ను కూడా ప్రతి జిల్లాకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. ఏవైనా గ్రీవెన్స్ లు పరిష్కారం చేయలేనివి ఉన్న ఎడల వాటిని వెంటనే క్లోజ్ చేయకుండా ప్రభుత్వం దృష్టికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో పిజిఆర్ఎస్ నోడల్ అధికారిని దీప్తి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ని మర్యాద పూర్వకంగా కలిసిన**

# ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫిషనల్స్ అసోసియేషన్ నాయకులు


**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 02 సూర్య న్యూస్** జిల్లాను అభివృద్ధి పథంలో నడపటానికి మీడియా సహకారం అవసరమన్న జిల్లా కలెక్టర్ విజయవాడ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫిషనల్స్ అసోసియేషన్ (APMPA) ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొడ్డు విజయ్ బాబు నేతృత్వంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ని మర్యాద పూర్వకంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫిషనల్స్ అసోసియేషన్ (APMPA) నాయకులు కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీషా వాస్తవాలను వెలికి తీసి వార్తలను నిష్పక్షపాతంగా రాయాలని, జిల్లాను అభివృద్ధి లో నడపటానికి మీడియా సహకారం అవసరమని పేర్కొన్నారు. తన దృష్టికి వచ్చిన జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫిషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి యేమినేని రమణ, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పసుపులేటి చైతన్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, విజయవాడ సిటీ ఉపాధ్యక్షులు కోట రాజ పాల్గొన్నారు.



# గుంతలు లేని రహదారులు కూటమి ప్రభుత్వం లక్ష్యం

**- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 02సూర్య న్యూస్** రాష్ట్రంలో గుంతల రహిత రహదారుల మరమ్మత్తుల పనుల పరిశీలనలో భాగంగా నేడు రాష్ట్ర రోడ్లు%డ% భావనల శాఖ



మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి చిలకలూరిపేటలో రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట రూరల్ మండలం ఎడవల్లి గ్రామం టిడిపి కార్యాలయంలో పార్టీ నేతలు కార్యకర్తలతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కాసేపు ముచ్చటించారు. అనంతరం పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, టీడీపీ కరిమూల్లా, %ంం% సుబాని, రవి, కక్కెర నాగేశ్వరావు గ్రామా పార్టీ నాయకులు వాసు బాబు తదితరులు బీసీ జనార్ధన్ రెడ్డి ని పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. నరసరావుపేట చిలకలూరిపేట రోడ్డు విస్తరణ పై మంత్రి దృష్టికి నేతలు తీసుకురాగా.. సానుకూలంగా స్పందించారు. అనంతరం విలేఖరుల సమావేశంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ చిలకలూరిపేటలో నియోజకవర్గంలో రూ.5 కోట్లతో 109 కిలోమీటర్ల మేర 18 పనులను చేపట్టాం అని తెలియజేశారు. నరసరావుపేట - చిలకలూరిపేట మధ్య రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా మార్చేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలను సిద్ధం చేసిందనీ తొందరలో నే ప్రారంభిస్తాం అని, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఈ రోడ్ల విస్తరణ ప్రతిపాదన ముందే తమా దృష్టికి తీసుకువచ్చారు అని తెలియజేశారు. నరసరావుపేట - చిలకలూరిపేట మార్గం రాయలసీమ వాసులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందనీ అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం కోటప్పకొండకు వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకుని, అలానే ఈ మార్గంలో ట్రాఫిక్ పెరగడంతో తరచుగా యాక్సిడెంట్లు కూడా జరుగుతున్న పరిస్థితి నెలకొందన్నారు ఈ రోడ్డును అభివృద్ధి చేయనున్నాము అని తెలిపారు. సిఎం నారా చంద్రబాబునాయుడు గారు తెలిపినట్లు సంక్రాంతి పండగకల రాష్ట్రం లో అని రోడ్లు మరమ్మత్తులు అయ్యి గుంతలు లేని రహదారులను చూసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

# టిడిపి కార్యకర్తలు నలిగిపోతున్నారు

**మాలేపాటి బ్రదర్స్ ఆవేదన**

**కలలో ఊహించని పరిణామాలు చూస్తున్నాం**

**దగదర్తి డిసెంబర్ 02 సూర్య న్యూస్** కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు అహర్నిశలు శ్రమించి, పార్టీని గెలిపించుకున్న తర్వాత కూడా వైసీపీ ప్రభుత్వం లాగే ఇంకా దారుణాలు జరుగుతున్నాయి అని టీడీపీ దగదర్తి మాలేపాటి బ్రదర్స్ అన్నారు. ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడ, మంత్రివర్యులు నారా లోకేష్ కావలి నియోజకవర్గ పరిస్థితులను తెలుసుకొని ప్రజలను కాపాడాలి అని డిమాండ్ చేశారు.బడుగు బలహీన వర్గానికి చెందిన గొర్రెపాటి కార్తీక్ పై కేసు పెట్టి నానా రకాలుగా హింసించడం సరికాదంటూ దగదర్తి పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించరు. మాలేపాటి సోదరులు. వారికి తోడుగా అత్యధిక సంఖ్యలో ఆయా గ్రామ ప్రజలు మరియు టిడిపి శ్రేణులు కూడ దగదర్తి పోలీస్ స్టేషన్ ఎదురుగా బయట నుంచి నిరసన కార్యక్రమం చేపట్టారు దగదత్తి ఎస్సై అయినటువంటి జంపని ప్రసాద్ దళిత యువకులపై అమానుషంగా బిట్రగుంట పోలీస్ స్టేషన్లో నిర్బందించి కులం పేరుతో దూషించడమే కాకుండా విచక్షణారహితంగా వారిని కొట్టారని బాధితులు మీడియాకు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఎదుట బయటాయించిన దగదర్తి మండల నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు మరియు మాలేపాటి రవీంద్ర నాయుడు మాట్లాడుతూ దగదర్తి పోలీస్ జంపాని ప్రసాద్ మండలంలోని పొలంలో పనికి వెళ్లిన వారిపై అమానుషంగా కొట్టడమే కాక కులం పేరుతో దూషించి వారిని బిట్రగుంట స్టేషన్లో నిర్బందించారని తెలిపారు.దగదర్తి మండలం ఎస్సై ను తక్షణమే విధుల నుంచి తొలగించాలని అలాగే బాధితుల కు న్యాయం చేయాలని డి.ఎస్.పి.ఎస్.పి వచ్చేంత వరకు ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. అయితే బోగోలు మండలం బిట్రగుంట ఎస్సై బొజ్జ నాయక్ దగదర్తి పోలీస్ స్టేషన్ కు చేరుకొని బాధితులు నుండి వినతి పత్రం అందుకున్నరు. జిల్లా ఎస్పీ ఈ విషయంపై జోక్యం చేసుకొని బాధితులకు న్యాయం చేయాలని మాలపాటి బ్రదర్స్ డిమాండ్ చేశారు .








**పెన్నానది ప్రవాహంలో చిక్కుకున్న ఆరుగురు వ్యక్తులను కాపాడిన**

# ఒడ్డుకు చేర్చిన కోవూరు పోలీస్ సిబ్బంది

**నెల్లూరు/ కోవూరు డిసెంబర్ 02 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం లోఇటీవల తుఫాన్ కారణంగా పెన్నా నదిలోవరద నీరు రోజురోజుకి పెరిగిపోతున్న నేపథ్యంలో. కోవూరు మండలం జమ్మి పాలెం వరద పెన్నా నదిలో 6 మంది వ్యక్తులు వెళ్లి నీటిలో చిక్కుకొని పోవటంతో స్థానికులు కోవూరు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన కోవూరు సిఐ సుధాకర్ రెడ్డి, ఎస్సై వై రంగనాథ్ గౌడ్ వారి సిబ్బందితో అక్కడికి చేరుకొని వెంటనే ఫైర్ సిబ్బందిని రప్పించి వారితో కలిసి నీటిలో చిక్కుకున్న ఆరు మందిని, మదనపల్లి నవీన్,చల్లకొలుసు కామమ్మ, చలం శెట్టి పోలయ్య, కత్తి గోవింద, కత్తి గణేష్, కత్తి వెంకటరమణయ్య అనే వ్యక్తులను రక్షతంగా ఒడ్డుకు చేర్చారు.ఘటనా స్థలానికి చేరుకున్న డి.ఎస్.పి చాకచక్యంతో ఆరుగురు ప్రాణాలు కాపాడిన సీఏ సుధాకర్ రెడ్డి, ఎస్సై రంగనాథ్ గౌడ్, పోలీస్ సిబ్బందిని, ఫైర్ సిబ్బందికి, డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసులు అభినందించారు.






# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయండి

**మధ్య దళారుల దోపిడీ నుండి రైతులను రక్షించండి..ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్**

**రుద్రవరం డిసెంబర్ 02 సూర్య న్యూస్** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా , సకాలంలో ప్రభుత్వాలు ప్రకటించిన కనీస మద్దతు ధరలు అమలు జరిగేందుకై, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రుద్రవరం మండలంలో వరి ధాన్యం పండించిన రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు పత్రికా ప్రకటన లో తెలిపారు.రుద్రవరం మండలంలోని అన్ని గ్రామాల్లో వరి పంట వేసిన రైతులు గతరెండు రోజుల నుండి ఆకాశమంత మేఘవృతమై ఉండటం, అక్కడక్కడ వర్షాలు పడటం చూసి పకృతి వల్ల తాము వేసిన వరి పంట మొత్తం చేతికి వచ్చే దశలో నష్టపోతుందే మో నని భయాందోళనలో రైతులు జీవిస్తున్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో వరి కోసిన రైతులు బస్తా కేవలం 1300 నుండి1400 రూ.లకే అమ్ముకుంటున్నారన్నారు. ప్రతిగ్రామంలో రైతులు ఒక ఎకరా వరి పండించుటకు 40000 నుండి 45000రూ. ల వరకు పెట్టుబడి పెట్టినారు. పంట దిగుబడి కేవలం30నుండి 35 బస్తాలు వస్తున్నవి. కేవలం పెట్టుబడి ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదు. అరుకాలం రైతులు చేసిన శ్రమ కూడా వృధా అవుతున్నది. ఏ ఒక్క గ్రామంలో కూడా సకాలంలో ప్రభుత్వ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల మధ్య దళారులు తమకిష్టం వచ్చినట్టు రైతాంగాన్ని దోపిడీ చేస్తున్నారు. తేమ శాతం పేరుతో ఒక్కొక్క బస్తాకు మూడు నుండి నాలుగు కేజీలు అదనంగా తీసుకుంటున్నారు. అలాగే ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో అధికారపక్షం, విపక్షం పార్టీలన్నీ రైతుల ఓట్ల కోసం విత్తనాల నుండి పంటల గిట్టుబాటు ధర వరకు అన్ని అమలు చేస్తాం, రైతుల్ని అభివృద్ధి చేస్తాం అన్న వాళ్లు ప్రస్తుతంకనీసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అమలు జరిపించుటకు ముందుకు రాకపోవడం సిగ్గుచేటైన విషయం అన్నారు.రైతుల వద్ద నుండి మిల్లర్లు ,మధ్య దళారుల చేతుల్లో కి వరి పంట మొత్తం వెళ్లే వరకు ప్రభుత్వ కొనగోళు కేంద్రాలు ఏర్పాటు చేయరు . కావున రైతులంతా వెంటనే ఏకమై ప్రభుత్వమే కనీసమద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతూ ఆందోళనలు చేయాలని పిలుపునిచ్చారు.



# గాజులపల్లి ఆర్ఎస్ డిపోకు ఆటో తరలింపు

**మహానంది డిసెంబర్ 02 సూర్య న్యూస్** మండలంలోని ఒక ప్రాంతం నుండి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న అటవీ సంపదను గాజులపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఉన్న అటవీ శాఖ




డిపోకు సోమవారం పట్టుబడ్డ వాటిని తరలిం చినట్లు విశ్వసనీయ సమాచారం. ఆటోలో అక్రమంగా తరలిస్తున్న అటవీ సంపదకు సంబంధించి మహానంది పోలీసు లకు సమాచారం రావడంతో దానిని స్వాధీనం చేసుకొని అటవీ శాఖ వారికి అప్పగించినట్లు సమాచారం. ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుంది అని పోలీసులకు సమాచారం అందడంతో దాడులు నిర్వహించి ఆటో తో సహా అటవీ సంపదను అటవీశాఖ వర్గాలకు అప్పగించినట్లు తెలుస్తుంది. అటవీ శాఖ వర్గాలు వాటిని గాజులపల్లి ఆర్ఎస్ డిపోకు తరలించారని తెలిసింది. ఎర్రచందనమా లేక నకిలీ ఎర్రచందనమా అనేది అటవీశాఖ వర్గాలు నిర్ధారించాల్సి ఉంది. మహానంది అటవీ శాఖ డిఆర్ఓ హైమావతి దీనిపై ఫోన్ ద్వారా సంప్రదించగా విచారణ చేస్తున్నామని గాజులపల్లి ఆర్ఎస్ డిపోకు ఆటో తో సహా అటవీ సంపదను తరలించమన్నారు. పూర్తి విచారణ అనంతరం వెల్లడిస్తామన్నారు.

### బొమ్మూరు జంక్షన్ లో జాతీయ రహదారి పై బైక్ ఢీ ఘటనలో

# గాయపడిన వ్యక్తికి ప్రాథమిక చికిత్స

**మానవత్వం చాటుకున్న మంత్రి కందుల దుర్గేష్**

**రాజమహేంద్రవరం (రూరల్) డిసెంబర్ 02 సూర్య న్యూస్:** బొమ్మూరు జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై ప్రమాదం బైక్ ఢీ కొన్న ఘటన లో గాయపడిన వ్యక్తికి దగ్గరుండి




ప్రాథమిక చికిత్స అందించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలులో తన కార్యాలయానికి వెళ్తుండగా అదే దారిలో ప్రమాద ఘటనను చూసి చలించిన మంత్రి కందుల దుర్గేష్ క్షతగాత్రున్ని చూసి తన కాన్వాయ్



ఆపి మానవత్వంతో వెంటనే తన వ్యక్తిగత సిబ్బందితో సహాయక చర్యలు చేపట్టిన మంత్రి దుర్గేష్ తన సిబ్బందితో అంబులెన్స్ కి ఫోన్ చేయించి త్వరితగతిన ప్రాథమిక చికిత్స అందేలా ఏర్పాటు చేసిన మంత్రి కందుల దుర్గేష్ దగ్గరుండి క్షతగాత్రున్ని స్థానిక ఆసుపత్రికి తరలింపు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి దుర్గేష్ బందోబస్తులో ఉన్న పోలీస్ లతో చర్చించి బాధితులకు వైద్య సాయం అందే వరకు దగ్గరుండాలని సూచించిన మంత్రి దుర్గేష్ మంత్రి కందుల దుర్గేష్ స్పందించి చేపట్టిన సహాయక చర్యలపై హర్షించిన ప్రజలు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





**మంత్రాలయం డిసెంబర్0 2 సూర్య న్యూస్ :** మంత్రాలయం లో సోమవారం కర్నాటక ఆర్టీసీ బస్సు ఢీకొని చెట్నపల్లి గ్రామానికి చెందిన సాయిలన్న 50 సం వ్యక్తి మృతి చెందినట్లు మంత్రాలయం హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు తెలిపారు . రాయచూర్ నుండి మంత్రాలయం బస్సు వస్తుండగా మంత్రాలయానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అభయ ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర రోడ్డు ప్రమాదం జరిగిందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రోగులకు సకాలంలో వైద్యం అందించాలి

**శ్రీకాళహస్తి :** ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్యం అందించాలని జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. శ్రీరామ్ నగర్ కాలనీలోని యు పి హెచ్ సి సెంటర్ ను



సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గర్భవతులకు ఆరోగ్య సిబ్బంది అందిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. యుపిహెచ్సి పరిధిలోని చిన్నపిల్లలు వారికి అందాల్చిన టీకాలను సకాలంను అందించాలన్నారు. ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు. అనంతరం గజేంద్ర నగర్, భాస్కర్ పేట యు పి హెచ్ సి పరిధిలోని సచివాలయాలు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పథకాలను వారికి వివరించి ఆయుష్మాన్ భారత్ ఐడి, ఆర్ సి హెచ్ ఐ డి తదితర కార్యక్రమాల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్సీ వైద్యులు డాక్టర్ బాలు, ఆయుర్వేద డాక్టర్ శైలజ, డాక్టర్ స్రవంతి, డాక్టర్ రెడ్డి రూపేష్, డిపిఓ ప్రకాష్, ఎస్ ఓ నాగేంద్రబాబు, సూపర్వైజర్లు కళావతి, సురేష్ బాబు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు

# విజిచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం..

**జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్**

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 94 ఫిర్యాదులు

### వృద్దులు, దివ్యాంగుల వద్దకు వెళ్ళి ఫిర్యాదులు స్వీకరించి భరోసా కల్పించిన ...జిల్లా ఎస్పీ

**కర్నూలు డిసెంబర్ 02సూర్య న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన



స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జి. బిందు మాధవ్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 94 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని..** 1)బెంగుళూరుకు చెందిన ఒరిజన్ ఇన్ఫోటెక్నాలజీ, కియోస్క్ వంటి కంపెనీలలో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి హైదారాబాద్ లో కన్సల్టెన్సీ నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్, రాకేష్, అశ్విని, కిరణ్ కుమార్ లు కలిసి నన్ను నమ్మించి మోసం చేశారు. నేను డోన్ లో గవర్నమెంట్, వెంకటేశ్వర, వైష్ణవి డిగ్రీ కళాశాలలలో లెక్చరర్ గా పని చేస్తుండడంతో నన్ను నమ్మి నాకు తెలిసిన 25 మంది రూ. 50 లక్షల దాకా ఇచ్చి మోసపోయామని, 2 నెలల పాటు బెంగుళూరులో జీతాలు ఇచ్చి కంపెనీలు తీసివేసి మోసం



చేశారని కర్నూలు , ముజఫర్ నగర్ కు చెందిన ప్రసన్నలక్ష్మీ ఫిర్యాదు చేశారు. 2)కొట్టాల (గుడిసె) ను ఆక్రమించుకున్న వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు మండలం, రేమట గ్రామానికి చెందిన నడిపి సుంకన్న ఫిర్యాదు చేశారు. 3)ఆస్తి మొత్తం తన పేరు మీద రాసి ఇవ్వాలంటూ కుమారుడు శివశంకర్ రెడ్డి మద్యం తాగి వచ్చి ప్రతి రోజు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కోడుమూరు మండలం, పులకుర్తి గ్రామానికి చెందిన విజయ భాస్కర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. 4)మాకు చెందిన మిగులు భూమి 2 ఎకరాల 50 సెంట్ల స్థలాన్ని బంధువులైన ఈశ్వరయ్య, రాముడు కలిసి ఆక్రమించుకున్నారని న్యాయం చేయాలని కర్నూలు, మండలం, దిన్నెదేవరపాడు గ్రామానికి చెందిన ఎల్లమ్మ ఫిర్యాదు చేశారు. 5)మాకు చెందిన స్థలంలో 2 అడుగుల స్థలాన్ని నడవడానికి లేకుండా మూసి వేసి, పైప్ లైన్ కూడా తీసివేశారని వాటిని ఇప్పించి న్యాయం చేయాలని కల్లూరు మండలం, నాయకల్లు గ్రామానికి చెందిన తిరుపాలు, నాగేంద్రమ్మ దంపతులు ఫిర్యాదు చేశారు. 6)కర్నూలు , వాల్ మార్ట్ ప్రక్కన ఉన్న జగదీష్ షాపింగ్ మాల్ లో ఉన్న శ్రీ బాలాజీ ఆయుర్వేదిక్ సెంటర్ కు షాప్ నెం. 215 కు చెందిన గౌతమ్ అనే వ్యక్తి కాళ్ళనొప్పులతో బాధపడుతున్న వృద్దులను



లక్ష్యంగా ఎంచుకుని కాళ్ళనొప్పులు నయం చేస్తామని వారిని నమ్మించి , ఆయుర్వేదిక్ మందులు ఇస్తామని చెప్పి డబ్బులు తీసుకొని నకిలీ మందులు ఇచ్చి పలువురిని మోసం చేశాడని కర్నూలు, హౌసింగ్ బోర్డుకు చెందిన దేవ భాస్కర్ రెడ్డి , పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు. 7)ఆన్ లైన్ లో ఎలక్ట్రికల్ స్కూటర్ కోనుగోలు చేద్దామని , ఫేస్ బుక్ లో చూసి వెతుకుచుండగా, ఒక బుకింగ్ ఐడితో ఎలక్ట్రికల్ స్కూటర్ రూ. 50 వేలు డిస్కౌంట్ వస్తుందని చెప్పి నమ్మించారు. రూ. 89,500 ట్రాన్స్ఫర్ చేయించుకుని సైబర్ నేరగాళ్ళు మోసం చేశారని రికవరీ చేసి న్యాయం చేయాలని కర్నూలు, ఆదిత్యా నగర్ కు చెందిన చాంద్ భాషా ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ శివశంకర్ పాల్గొన్నారు.

### సైబర్ నేరాలపై...

# అవగాహన సదస్సు

**బిక్కవోలు డిసెంబర్ 02 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం మండల కేంద్రం బిక్కవోలు ఎస్సై వాసంశెట్టి రవిచంద్ర కుమార్ పర్యవేక్షణలో అనపర్తి



సిఐ సుమన్ ముఖ్య అతిథిగా స్థానిక ప్రైవేట్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఓఎల్ఎక్స్ మోసాలు, సోషల్ మీడియా, ఉపాధి, లోన్ యాప్, ఫేక్ పోలీస్, ఓటిపి ఏటీఎం మరియు క్రెడిట్ కార్డులు పేరుతో అనేక మోసాలు జరుగుతున్నాయని ఈ మోసాల వల్ల అనేకమంది అవగాహన లేక ప్రాణాలు కూడా కోల్పోవడం జరుగుతుందని అటువంటివి జరగకుండా అరికట్టాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# షష్టి ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పి భవ్య కిషోర్






**బిక్కవోలు డిసెంబర్ 02 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలకు ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పి భవ్య కిషోర్ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవములను పురస్కరించుకుని సదరు షష్టి జరుగు ప్రదేశములను స్నానాల రేవును బాణాసంచా జరుగు ప్రదేశములను ట్రాఫిక్ డైవర్షన్ లను పర్యవేక్షించడం జరిగిందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమంత్ ఎస్సై బి రవిచంద్ర కుమార్ పాల్గొన్నారు ఎస్ఐ సూచనలకు డి.ఎస్.పి భవ్య సంతృప్తి వ్యక్తం చేశారు

# జిల్లా కలెక్టర్ డ్వామా, స్త్రీ శిశు సంక్షేమ, రెవిన్యూ భూ సంబంధ, పరిశ్రమల శాఖ ప్రగతి పై సమీక్ష

**అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో సమర్ధవంతం పనితీరుని ఉండాలి**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 02సూర్య న్యూస్:** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఉపాధిహామీ పని దినాలు లక్ష్యం సాధించే దిశగా చర్యలు






తీసుకోవాలని తెలిపారు. తక్కువ ప్రగతి సాధించిన మండల స్థాయి అధికారులు మెరుగైన ఫలితాలు సాధించడం ముఖ్యం అన్నారు. గృహ నిర్మాణ పనులకు సంబంధించి పని దినాలు లక్ష్యం 100 శాతం సాధించాల్సి ఉందన్నారు. 84 శాతం లక్ష్య సాధనలో రాష్ట్ర స్థాయిలో ప్రధమ స్థానం లో ఉన్నామని పేర్కొన్నారు.సాక్ష్యం 2024-25 కింద జిల్లాలో 704 అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ వాటికలు , టాయిలెట్స్ నిర్మాణం, మరమ్మత్తులు , విద్యుత్తు సరఫరా వంటి అంశాలపై కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఐ సి డి ఎస్ అధికారి వివరాలు తెలియ చేస్తూ, 704 పోషణ వాటికలు కోసం 687 చోట్ల స్థలాలు గుర్తించామన్నారు. ఆయా కేంద్రాలలో 218 చోట్ల పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. 451 చోట్ల ప్రారంభించాల్సి ఉంటుందన్నారు .173 టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, వీటిలో 17 చోట్ల పనులు ప్రారంభం కాలేదని వివరించారు. బాల పెయింట్స్, మరమ్మత్తులు 704 కేంద్రాలలో చేపట్టి నూరు శాతం ప్రగతి సాధించినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా కి 694 ప్రభుత్వ ఆధ్వర్యంలోని కేంద్రాలలో విద్యుత్ సరఫరా ఉన్నట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 92,980 పరిశ్రమల యూనిట్స్ కి విద్యుత్ సరఫరా పై సర్వే చేపట్టాల్సి ఉందని జిల్లా కలెక్టర్ తెలియ చేశారు. ఇప్పటి వరకూ 23 మ్యానుఫాక్చర్యూనిట్స్, 147 సేవారంగంయూనిట్స్, 128 ట్రేడ్ యూనిట్స్ లలోసర్వే నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో కె ఆర్ సీసీ స్పెషల్ డిప్యూటి కలెక్టరు ఎస్. భాస్కర్ రెడ్డి , డ్వామా పిడి ఏ. నాగ మహేశ్వర రావు, జిల్లా పరిశ్రమ అధికారి శ్రీవనిధర్ రామన్, పిడి ఐ సి డి ఎస్ కే. విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త కు నాయకుడికి వైఎస్సార్సీపీ పార్టీ అండగా ఉంటుంది

**అక్రమ కేసులు ఎదుర్కొనేకి లీగల్ టీం ఏర్పాటు**

**హామీల అమలుకు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తాము:వైఎస్సార్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి**

**గుంతకల్లు డిసెంబర్ 02 సూర్య న్యూస్ :** పట్టణంలో వైఎస్సార్సీపీ ఐటీ సోషియల్ మీడియా నాయకులతో జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు నాయకునికి పార్టీ అండగా ఉంటుంది.అక్రమ కేసులకు బయపడేపనిలేదు పార్టీ పరంగా లీగల్ టీం ని ఏర్పాటు చేసాము ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక టీం లు అక్రమ కేసులపై పోరాటం చేసి పార్టీకి అండగా ఉంటుందన్నారు. అధికారాన్ని ఉపయోగించుకొని బెదిరిస్తే ఎవరు బెదిరిపోరు అని అన్నారు.వైఎస్సార్సీపీ జిల్లా ఐటీవింగ్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అనంత వెంకటరామిరెడ్డి జిల్లా అధ్యక్షులు అయినప్పటి నుండి సోషియల్ మీడియా కార్యకర్తలపై నాయకులకు అండగా నిలబడ్డాడు అని అన్నారు. కచ్చితంగా ప్రభుత్వం చేసే అక్రమ



కేసులపై మీ సహాయంతో పోరాటం చేస్తాం అన్నారు.పార్టీకోసం మేమంతా ఎప్పుడు సిద్ధంగా ఉన్నాం అన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పర్చకుండా ఇలా బెదరింపులకు దిగుతుందన్నారు. రాయలసీమ లో హైకోర్టు ని లా యూనివర్సిటీ ని కోప్పర్తి సెజ్ ని తరలించాలని చూస్తున్నారు అని అన్నారు. రాయలసీమ కి అన్యాయం చేస్తే కచ్చితంగా పోరాటం చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు చామలూరు రాజగోపాల్ ,శ్రావణ్ రెడ్డి ,రాకేష్, సాయి, శరన్ తదితరులు పాల్గొన్నారు.